


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 17-06-2022 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 231 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## రాష్ట్రంలో విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్య

- సమయంలోనైనా నేర్చుకునేలా ఇ-లెర్నింగ్ కార్యక్రమం - ఇంగ్లీషు మీడియం, ద్విభాషలతో కూడిన పాఠ్యపుస్తకాలు
- వైఎస్ జగన్ సర్కార్ మరో కీలక ముందడుగు




**అమరావతి (విజయభాను న్యూస్) :** ప్రపంచంతో పోటీపడే విధంగా, ఉజ్వల భవిష్యత్తు ఉన్న పిల్లలను తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగువేసింది. నాడు-నేడు, ఇంగ్లీషు మీడియం, ద్విభాషలతో కూడిన పాఠ్యపుస్తకాలు, విద్యాకానుక, అమ్మ ఒడి, గోరుముద్దలాంటి కార్యక్రమాలతో విద్యారంగంలో చరిత్ర సృష్టించిన రాష్ట్ర ప్రభుత్వం మరో భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన సుప్రసిద్ధ ఎడ్యుకేషనల్ టెక్ కంపెనీ 'బైజూస్'తో ఒప్పందం కుదుర్చుకుంది. సీఎం సమక్షంలో కమిషనర్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఎస్.సురేష్‌కుమార్, బైజూస్ వైస్ ప్రెసిడెంట్, పబ్లిక్‌పాలసీ హెడ్ సుస్మిత్ సర్కార్ సంతకాలు చేశారు. వర్చువల్ పద్ధతిలో 'బైజూస్' వ్యవస్థాపకుడు, సీఈఓ రవీంద్రన్ అమెరికా నుంచి పాల్గొన్నారు.

రాష్ట్రంలో విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్య అందించడంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రత్యేక దృష్టిపెట్టారు. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సందర్భంగా వివిధ యూనికార్న్ కంపెనీల వ్యవస్థాపకులు, సీఈఓలు, కీలక అధికారులతో సీఎం సమావేశమయ్యారు. అక్కడే బైజూస్ వ్యవస్థాపకుడు బైజూ రవీంద్రన్‌తో సీఎం సమావేశమయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు ఎక్కడైనా, ఎప్పుడైనా, ఏ సమయంలోనైనా నేర్చుకునేలా ఇ-లెర్నింగ్ కార్యక్రమంపై నిశితంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామంటూ రవీంద్రన్

తరువాయి 2లో..

## ఐటీ హబ్ గా విశాఖ వడివడి అడుగులు

- సెప్టెంబర్ లోగా విశాఖలో ఇన్ఫోసిస్ విస్తరణ
- 23 సంఖ్యన్నా, ఎన్నికలన్నా బాబుకు చెమటలే
- భారత ఆర్థిక ప్రగతి ప్రశంసనీయం
- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఐటీ హబ్ గా విశాఖపట్నం వడివడిగా అడుగులు వేస్తోందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. వైజాగ్ బీచ్ ఐటిని ప్రోత్సహిస్తూ దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెల్లడించిన ఆలోచనలతో స్ఫూర్తి పొందిన ప్రముఖ ఐటీ దిగ్గజ కంపెనీ ఇన్ఫోసిస్ విశాఖ నుంచి తమ కార్యకలాపాలను ప్రారంభించనున్నట్లు ప్రకటించిందని పేర్కొన్నారు. సెప్టెంబర్ లోగా విశాఖలో సంస్థ విస్తరిస్తుందని, సుమారు వెయ్యి మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. తనకు మానసికంగా శారీరకంగా ఎటువంటి బలహీనత లేదని చెప్పుకుంటున్న చంద్రబాబుకు 23 సంఖ్యన్నా, ఎన్నికలన్నా చెమటలు పడుతున్నాయని ఏద్దేవా చేసారు. చరిత్ర తిరగరాయ డానికి చోడవరం వచ్చానని తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ప్రకటిస్తే, జూమ్ మీటింగ్ షాక్ నుంచి ఇంకా తేరుకోలేనందున సభకు తేదేపా అంతర్జాతీయ అధ్యక్షుడు లోకేష్ హాజరు కాలేదని, ఎలాగూ కనుమరుగైపోతున్న పార్టీ సభకు హాజరైతే పెట్రోల్ దండగని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు అచ్చన్నాయుడు హాజరు కాలేదని ఎద్దేవా చేసారు. ఇండియన్ రైల్వే సదరన్ జోన్

తరువాయి 2లో..

## దేశంలోనే ప్రధాన నగరంగా విశాఖను నిలపాలి

### జిల్లా ఇంచార్జ్ మంత్రి విడదల రజని



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ జిల్లాను రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే అభివృద్ధి చెందిన నగరంగా నిలపాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్దేశమని జిల్లా ఇంఛార్జ్ మంత్రి మరియు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్యా శాఖామంత్రి విడదల రజని అన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇంఛార్జ్ మంత్రి విడదల రజని అధ్యక్షతన జిల్లా సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జి.వి.ఎం.సి, విఎంఆర్ డి ఎ, వైద్య ఆరోగ్య శాఖ పాఠశాల విద్యాశాఖ, గృహ నిర్మాణం, పంచాయితీరాజ్, గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్యం, రహదారులు మరియు భవనాలు, పర్యాటకం తదితర శాఖల పై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జి.వి.ఎం.సి పరిధిలో వార్డు సచివాలయాల ద్వారా 99.82 శాతం సర్వీసులను ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో చెత్త తొలగింపులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, శానిటేషన్ మెరుగుపరచడానికి ప్రస్తుతం జి.వి.ఎం.సి లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని జి.వి.ఎం.సి కమిషనర్ ను ఆదేశించారు. అదే విదంగా మంచినీళ్ల సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టాలని, వీధి దీపాల ను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని అన్నారు. వివిధ అవసరాల నిమిత్తం అండర్ కనెక్షన్ కొరకు రోడ్లను త్రవ్వి ఉన్న వాటిని

తరువాయి 2లో..



## గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు శుభవార్త

విజయవాడ: రాష్ట్రంలోని గ్రామ వార్డు, సచివాలయ ఉద్యోగులకు తీపి కబురు అందించింది ఏపీ ప్రభుత్వం. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ప్రొబేషన్ డిక్లరేషన్‌కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని పరీక్ష పాస్ అయిన వారందర్నీ ప్రొబేషన్ డిక్లరేషన్ చేసే అధికారాన్ని కలెక్టర్లకు అప్పగించాలని నిర్ణయించింది. ఈ ప్రతిపాదనపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతకం చేశారు కూడా. ఒకటి, రెండు రోజుల్లో ఇందుకు సంబంధించిన అధికారిక ఉత్తర్వులు వెలువడనున్నాయి. ఇక సచివాలయ ఉద్యోగులకు కొత్త పే స్కేల్ ప్రకారమే జీతాలు ఇవ్వాలని సీఎం జగన్ ఆదేశించారు. సీఎం తాజా ఆదేశాలతో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు కొత్త పీఆర్సీ ప్రకారం జీతాలు పెరిగినట్లు అయ్యింది.

## టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించిన చంద్రబాబు



అనకాపల్లి విజయభాను : రాష్ట్రంలో సైకో పాలన నడుస్తుందని, టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. గురువారం స్థానిక రింగ్‌రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన, తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయాన్ని చంద్రబాబునాయుడు ప్రారంభించారు. ముందుగా అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు బుద్ద నాగజగదీష్ ఆధ్వర్యంలో పార్టీ నేతలు, కార్యకర్తలు చంద్రబాబుకు ఘన స్వాగతం పలికి గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరించి ప్రజలను, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యకర్తలలో ఉత్సాహం నింపారు. అనంతరం ఉప్పల చంద్రశేఖర్ కళ్యాణమండపంలో టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు పిలా గోవింద సత్యనారాయణ, వంగలపూడి అనిత,

తరువాయి 4లో..




## టెన్త్ విద్యార్థులకు తీపి కబురు

**అమరావతి (విజయభాను న్యూస్) :** 2022: టెన్త్ విద్యార్థులకు ఏపీ ప్రభుత్వం తీపి కబురు అందించింది. తొలిసారి టెన్త్ విద్యార్థులకు బెటర్‌మెంట్ అవకాశ మిచ్చింది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం. ఇప్పటివరకూ ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు మాత్రమే బెటర్‌మెంట్ అవకాశం ఉంది. కాగా, రెండేళ్ల కోవిడ్ పరిస్థితులతో ఉత్తీర్ణతాశాతం తగ్గిన నేపథ్యంలో పదవ తరగతి విద్యార్థుల సౌలభ్య కోసం బెటర్‌మెంట్ అవకాశమిస్తూ నిర్ణయం తీసుకుంది. 50

తరువాయి 4లో..

# ప్లాస్టిక్ నిషేధిత స్టిక్కర్ పూర్తి స్థాయిలో అతికించకపోవడంపై
## కమిషనర్ ఆగ్రహం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : దుకాణాలకు పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ నిషేధిత స్టిక్కర్లు అతికించక పోవడంపై జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జోన్-3, ఎంవిపి రైతు బజార్, ఎఎస్ఆర్‌గ్రౌండ్ వద్ద ఉన్న గెడ్డ, చిన్నవాల్తేరు కొటక్ స్కూలు పరిసరప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎంవిపి రైతు బజారులోప్లాస్టిక్ నిన్చేదిత స్టిక్కర్లు దుకాణాల వద్ద అతికించక పోవడంపైప్రధాన వైద్యాధికారి, జోనల్ కమిషనర్ లపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై నగరంలో ఏ దుకాణాన్ని సందర్శించినా, తప్పనిసరిగాస్టిక్కర్లు అందరికీ కనిపించే విధంగా అతికించాలని లేని యెడల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతు బజార్లలో రైతులు, వినియోగదారులు ప్లాస్టిక్ పై అవగాహన కలిగివున్నారని, ఎవ్వరూ బజారుకు ప్లాస్టిక్‌సంచులను ఉపయోగించడం లేదని, ప్రజలలో చాలా వరకు మార్పు కనిపిస్తుందని,దీనిపై మరింత విస్తృత ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరంఎఎస్ రాజా కాలేజ్ గ్రౌండ్ వెనకవున్న గెడ్డను పరిశీలించారు. గెడ్డలోప్లాస్టిక్ వ్యర్థాలు అధికంగా వున్నాయని, గెడ్డకు దగ్గరలో ఉన్నదుకాణాలకు ప్లాస్టిక్ ను గెడ్డలో వేయకుండా నిరోధించాలని, అవసరమైన,విస్తృతంగా అనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్ కలిగి వుంటే అపరాధ రుసుం వసూలుచేయాలని ఆదేశించారు. తదుపరి చిన్న వాల్తేరులోని కొటక్ సర్వీస్ స్కూలువద్ద వున్న ట్రాన్స్ఫార్మర్ వద్ద వ్యర్థాలు అధికంగా వుండడం గమనించి,గతంలో ఈ ట్రాన్స్ఫార్మర్ వద్ద వ్యర్థాలు పడకుండా చూడాలనిఆదేశించినా, ఏ చర్యలు చేపట్టలేదని శానిటరీ ఇన్స్పెక్టర్ ను, శానిటరీకార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ఆ ప్రాంతాన్ని వెంటనేశు భ్రపరచి చెత్త వేయకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ పర్యటనలో 18వ వార్డు కార్పొరేటర్ గొలగాని మంగవేణి, ప్రధానవైద్యాధికారి డాక్టర్ కెఎస్-ఎల్ జి శాస్త్రి, జోనల్ కమీషనర్ శివప్రసాద్, టిపిఓ ప్రమీల, ఎంవిపి రైతు బజార్ ఎ.ఓ. ప్రసాద్, శానిటరీసూపర్వైజర్ జనార్ధన, శానిటరీ ఇన్స్పెక్టర్లు, మలేరియా ఇన్స్పెక్టర్‌శ్రీనివాస్, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# వార్డులలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయం
## - నగర మేయర్ గొలగాన హరి వెంకట కుమారి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగరంలో ఉన్న వార్డులలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె జోన్-3, 17వ వార్డు పరిధి పెదవాల్తేరులోని వెంకటేశ్వర స్వామి గుడి, లాసన్స్ బే కాలనీలలో సుమారు రూ.19.90 లక్షల వ్యయంతో బిటి రోడ్డు, సీసీ కాలువల నిర్మాణానికి వి.ఎం.ఆర్. డి.ఎ చైర్ పర్సన్ అక్రమాని విజయ నిర్మల, కార్పొరేటర్ గేదెల లావణ్య తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రతి వార్డుకు కనీస మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. కార్పొరేటర్ వినతి మేరకు వార్డులో నేడు రూ.19.9 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని, 3వ జోన్ పరిధిలో త్రాగునీరు, వీధి దీపాల నిర్వహణ, పారిశుద్ధ్యం ప్రత్యేక దృష్టి సారించి వార్డులో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నామని ఆమె తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టినగడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి విశేష ఆదరణ లభిస్తుందని, ప్రతిసంక్షేమ పథకాలు, అభివృద్ధి 95 శాతం పూర్తి చేసి శాసనసభ్యులతో గడపగడపకువెళ్లడం జరుగుతుందని, వెళ్లిన ప్రతి చోట మహిళలు బ్రహ్మరథం పడుతున్నారని, ఇదే జగనన్న మంచి పాలనకు నిదర్శనమని తెలిపారు. ఇదేస్ఫూర్తితో రానున్న రోజుల్లో ఇంకా మంచి అభివృద్ధి కార్యక్రమాలుఎన్నో చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. తూర్పు నియోజకవర్గంలో ఇల్లులేని నిరు పేదలకు నేడు పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందనితెలిపారు.

ఈ కార్యక్రమంలో 20వ వార్డు కార్పొరేటర్ ఎన్. లక్ష్మి, జోనల్‌కమిషనర్ శివప్రసాద్, జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులు, వై.ఎస్.ఆర్‌సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు సంస్కారం, సామాజిక బాధ్యతలను అలవరచాలి
## బిసిడిఇ చైర్మన్ నేదురమల్లి రామ్‌కుమార్ రెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర యువతలో విద్యతో పాటు సంస్కారం, సామాజిక బాధ్యతలను అలవరచే దిశగా పనిచేయాలని బోర్డ్ ఫర్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ త్రూ ఎడ్యుకేషన్(బిసిడిఇ) చైర్మన్ నేదురమల్లి రామ్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం సమావేశ మందిరంలో ఏయూ కళాశాలలు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తూ మంచి పౌరులుగా తీర్చిదిద్దడం తమ లక్ష్యమన్నారు. ప్రభుత్వంలో ప్రజలకు భాగం చేయడం ఎంతో అవసరమన్నారు. ప్రతీ కళాశాలలో బిసిడిఇ కోఆర్డినేటర్‌ను, స్టూడెంట్ అంబాసిడర్లను ఏర్పాటు చేయాలన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి యువతకు అందించే నిజమైన ఆస్తిగా విద్యను భావిస్తూ, దీనికోసం అనేక సంక్షేమ పథకాలను అమలు జరుపుతున్నారన్నారు. విద్య, వైద్యం ముఖ్యమంత్రికి ఇష్టమైన అంశాలన్నారు. గ్రామస్థాయిలో పరిపాలన తీసుకువెళ్లిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డికి సాధ్యమన్నారు. దీనిని నేడు దేశంలో అనేక రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని అమలుకు సిద్ధమవుతున్నాయన్నారు.ప్రజల వద్దకు నేడు సేవలు చేరువయ్యాయన్నారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక ప్రగతిలో భాగం చేయాలన్నారు. విద్య మంచి వ్యక్తిత్వాన్ని అందిస్తుందని సమాజం ఆశిస్తోందన్నారు. తప్పటడుగు వేసే యువతను సరిదిద్దాల్సిన బాధ్యత ఉందన్నారు. త్వరలో కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో సమావేశం నిర్వహించి బోర్డ్ ఆశయాలు, కార్యాచరణ వివరించడం జరుగుతుందన్నారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్ కె.శ్రీనివాస రావు, ఎస్.కె భట్టి, టి.శోభశ్రీ, వి.విజయలక్ష్మి, సిడిసి డీన్ ఆచార్య ఎన్.సత్యనారాయణ, బిసిడిఇ సమన్వయకర్త ఆచార్య ఎన్.ఏ.డి పాల్,బిసిడిఇ సెక్రటరీ, సిఇఓ ఆచార్య ఎం.ఎల్.ఎస్ దేవ్ కుమార్ పాలక మండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్, క్రిష్ణమంజరి పవార్, హరి, అధికారులు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# రాష్ట్రంలో విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్య

చెప్పారు. ఈ చర్చల ఫలితంగా.. ఇవాళ బైజూస్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఎంఓయూ కుదుర్చుకుంది.

ఇప్పటివరకూ కొందరికే పరిమితమైన ఎడ్యుకేషనల్ టెక్నాలజీ విద్య ఇకపై ప్రభుత్వ స్కూళ్లలోని పిల్లలకు కూడా అందుబాటులోకి రానుంది. ఏడాదికి కనీసం రూ.20వేల నుంచి రూ.24వేలు చెల్లిస్తేకాని 'బైజూస్' ఇ- తరగతులు విద్యార్థులకు అందుబాలోకి రావు. అలాంటి నాణ్యమైన విద్య ఇప్పుడు ప్రభుత్వ స్కూళ్లలోని పిల్లలకు ప్రభుత్వం ఉచితంగా అందించనుంది. పేదరికం అన్నది నాణ్యమైన చదువులకు అడ్డం కాకూడదనే సంకల్పంతో వైఎస్. జగన్ సర్కార్ ఈ భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ సమీక్షా సమావేశానికి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పాఠశాల విద్యాశాఖ స్పెషల్ సీఎస్ బుడితి రాజశేఖర్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్. సురేష్ కుమార్, ఐ అండ్ పీఆర్ కమిషనర్ టి విజయకుమార్ రెడ్డి, ఇంటర్‌మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఎంవీ శేషగిరిబాబు, ఎస్ఎస్ఏ ఎస్‌పీడీ వెట్రిసెల్వి, బైజూస్ వైస్ ప్రెసిడెంట్ (పబ్లిక్ పాలసీ) సుస్మిత్ సర్కార్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ఎంఓయూ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంతో బైజూస్ భాగస్వామ్యం కావడం చాలా సంతోషకరం పేదపిల్లల జీవితాలను ఇది మారుస్తుంది

ఈ ప్రక్రియలో మీరు భాగస్వామ్యం కావడం అన్నది చాలా గొప్ప ఆలోచన మంచి చదువులను నేర్చుకునే విషయంలో పిల్లలను ముందుండి నడిపించడం అన్నది ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రధాన ఉద్దేశం. పదోతరగతిలో ఆంగ్లమాధ్య మంలో సీబీఎస్‌ఈ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడానికి ఇది దోహదపడుతుంది. ఇక్కడున్న మా అందరి కలలు సాకారం కావడానికి బైజూస్ భాగసామ్యం గొప్ప బలాన్నిస్తుంది బైజూస్ ద్వారా అందే నాణ్యమైన కంటెంట్, పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా తీర్చిదిద్దిన విజువలైజేషన్ ప్రభుత్వ స్కూళ్లలో 4 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అందుబాటులోకి వస్తుంది. విద్యారంగంలో ఇదొక మేలిమలుపు, ఇది ఒక గేమ్ ఛేంజర్ పెద్ద పెద్ద ప్రయివేటు స్కూళ్లలో, ఏడాదికి రూ.20వేల నుంచి 24వేల వరకూ చెల్లించి సబ్‌స్క్రైబ్‌చేసుకుంటే లభించని బైజూస్ కంటెంట్ ప్రభుత్వ స్కూళ్లలోని పేద పిల్లలకు అందుబాటులోకి వస్తుంది ప్రస్తుతం 8 తరగతి చదువుతున్న విద్యార్థులు.. తమ 10వ తరగతి పరీక్షలను సీబీఎస్‌నమూనాలో రాస్తారు. వీరిని ముందుండి నడిపించడానికి ట్యాబ్‌లు కూడా ఇస్తాం. డిజిటల్ పద్ధతుల్లో నేర్చుకునే విధానం, అభ్యసనరఅన్నీకూడా పిల్లలకు అందుబాటులోకి వస్తాయి. దీనివల్ల వీళు తమ పదోతరగతి సీబీఎస్ పరీక్షలను సులభంగా ఎదుర్కొంటారు. టీచర్లకు కూడా మంచి శిక్షణ లభిస్తుంది తమ బోధనను మరింత నాణ్యంగా అందించగలరు ట్యాబ్‌లకోసం దాదాపు రూ.500 కోట్లు ఖర్చు అవుతుంది. ఈ సెప్టెంబరులోనే 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు ఇస్తున్నాం. బైజస్ నుంచి అందుతున్న భాగస్వామ్యం చాలా అమూల్యమైనది. విద్యా రంగ వ్యవస్థలను మరింత మెరుగ్గా తీర్చదిద్దడానికి బైజూస్ సీఈఓ రవీంద్రన్ లాంటివారు ముందుకు రావడం శుభ పరిణామం దీనికి వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మరోసారి బైజూస్ రవీంద్రన్‌తో సమావేశమై ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడంపై దృష్టిపెడతాం స్విట్జర్లాండ్‌లో రవీంద్రన్‌తో జరిగిన సమావేశం అంశాలు నాకు గుర్తున్నాయి సానుకూల దృక్పథంతో ముందుకు రావడం చాలా సంతోషకరం

# ఐటీ హబ్ గా
# విశాఖ వడివడి అడుగులు

"భరత్ గౌరవ్" పేరుతో దేశంలోని ప్రసిద్ధ చారిత్రాత్మక సాంస్కృతిక ప్రదేశాలను కలుపుతూ దేశంలోనే మొట్టమెదటి ప్రైవేట్ ట్రైన్ నడిపేందుకు తీసుకున్న చొరవ ప్రశంసనీయమని,ఇది ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. అదే సమయంలో రైల్వేను ప్రైవేటు పరం చేసే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం పరిమితం చేయాలని సూచించారు. ఐఎండి వరల్డ్ కాంపిటేటివ్ ఇండెక్స్ ప్రకారం భారతదేశం ఆర్థికపరంగా ప్రశంసనీయమైన పెరుగుదలను నమోదు చేసిందని, ఇది ప్రపంచ సవాళ్లను అధిగమించి సరైన చర్యలు తీసుకుంటున్నట్లు సూచిస్తుందని అన్నారు. ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడానికి మరియు కోవిడ్-19 వల్ల ఏర్పడ్డ సంక్షోభం నుండి రికవరీకి ఎనలేని కృషి చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. తాడేపల్లి పార్టీ సెంట్రల్ ఆఫీస్ గురువారం జరిగిన ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి జన్మదిన వేడుకలకు హాజరవ్వడం సంతోషంగా ఉందని, తన చిరకాల మిత్రుడు కలకాలం నవ్వుతూ ఆరోగ్యంగా హాయిగా వర్ధిల్లాలని, ఇలాంటి పుట్టినరోజు పండగలు మరెన్నో జరుపుకోవాలని మనసారా ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

# దేశంలోనే ప్రధాన నగరంగా విశాఖను నిలపాలి
## జిల్లా ఇంఛార్జ్ మంత్రి విడదల రజని



వెంటనే మరమ్మత్తులు చేపట్టి పూర్తి చేయాలని జి.వి.ఎం.సి అధికారులను ఆదేశించారు. పట్టణ ఆరోగ్య కేంద్రాల పని తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రజలు ఆరోగ్యం కొరకు ముఖ్యమంత్రి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. విశాఖ జిల్లాలో ప్లాస్టిక్ నిషేదించడం చేయడం ఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా మంత్రి విశాఖ జిల్లాలో ప్లాస్టిక్ నిషేదించి పటిష్టమైన చర్యలు చేపట్టినందుకు జిల్లా కలెక్టర్ ను అభినందించారు. జగనన్న పట్టాల పంపిణీ కార్యక్రమం వేగవంతం చేయాలని, జగనన్నటౌన్ షిప్ లే అవుట్లు గురించి వి.ఎం.ఆర్.డి.ఎ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వి.ఎం.ఆర్.డి.ఎ ఆదాయం పెంచుకోవలసిన అవసరం ఉందని, ప్రభుత్వ భూములను పరిరక్షించుకోవలసిన అవసరం ఉందన్నారు. భీమిలిలోప్రస్తుతం ఉన్న ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చేందుకు గల అవకాశాలను పరిశీలిస్తామన్నారు. కె.జి.హెచ్ నందు వైద్యం కోసం వచ్చే పేదప్రజలకు టెస్టుల కోసం ప్రవేట్ ఆసుపత్రులకు పంపే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని కె.జి.హెచ్. సూపరింటెండెంట్ మైదిలిని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి అర్హులైన ప్రతి ఒక్కరికి అమ్మఒడి పథకం అమలు చేయడం జరుగుతోందని జిల్లా విద్యాశాఖ అధికారి మంత్రి కి వివరించారు. హుదూద్ సమయంలో నష్టపోయిన లబ్దిదారులకు మంజూరైన ఇళ్లను వారం రోజుల్లో లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని అధికారులు మంత్రికి తెలిపారు. 2022 - 2023 సంవత్సరంనకు గాను 382.49 లక్షలతో 13 రోడ్లు పనులను మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందన్నారు.

జిల్లాలో బీచ్ లను వి.ఎం.ఆర్.డి.ఎ., మరియు జి.వి.ఎం సి కలిసి సంయుక్తంగా అభివృద్ధి చేస్తే బాగుంటుందని మాజీ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు సూచించారు.

ఈ సమావేశంలో నగరమేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, మున్సిపల్ కమిషనర్ లక్ష్మీషా, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లేపల్లి సుభద్ర, వి.ఎం .ఆర్.డి.ఎ. చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల, పార్లమెంట్ సభ్యులు ఎం .వి.వి.సత్యన్నారాయణ, బి.వి.సత్యవతి, శాసన సభ్యులు అవంతి శ్రీనివాసరావు, అదీప్ రాజు, వెలగపూడి రామకృష్ణబాబు, వాసుపల్లి గణేష్, తిప్పల నాగిరెడ్డి, గణబాబు, ఎం .ఎల్.సి వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా పరవాడ దుర్గామాంబ పండుగ

## భారీ అన్నసమారాధన - విశేష స్పందన



పరవాడ (విజయభాను న్యూస్): పరవాడ గ్రామంలో శ్రీ దుర్గమాంబ అమ్మవారి పండుగ మహెూత్సవము గురువారం అంగరంఘ వైభవంగా జరిగింది. వేకువ జామున ఉదయం 5 గంటల నుండి అమ్మవారి ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి ప్రజలు భక్తులు తెల్లవారుజాము నుండి అమ్మవారి ఆలయానికి విచ్చే శారు. మధ్యాహ్నం ఆలయం వద్ద ఏర్పాటుచేసిన భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో చుట్టప్రక్కల ప్రజలు అందరూ పాల్గొనీ అమ్మవారి ప్రసాదామును స్వీకరించారు. ఈబారీ అన్నసమారాధనకు విశేషస్పందన లభించింది. అదేవిధంగా అమ్మవారిని గ్రామ పురవీధుల్లో ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిడిఓ హేమసుందరరావు, సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, జిల్ల ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, ఆలయ ధర్మకర్త పైల పోతినాయుడు , పెందుర్తి నియోజకవర్గ అగ్రిగోల్డ బాధితుల బాసట కమిటీ కన్వీనర్ పైల హరీష్ , వార్డు మెంబర్లు ,పైల వెంకట్రావు, నాయకులు పైల అప్పలనాయుడు, పైల పైడిం నాయుడు, డెక్క చెల్లారావు , పైల ప్రసాద్, యూత్ సభ్యులు ,మండలం ప్రభుత్వ అధికారులు, సర్పంచులు, ఎమ్‌పిటిసిలు, ప్రజలు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 35 వ వార్డు వైసీపీ కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు సేవలకు కృతజ్ఞత తెలుపుతూ పూలమాలలతో సత్కరించిన ఫ్రూట్స్ మార్కెట్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : 35వ వార్డు పరిధిలో ఉన్న ఫ్రూట్స్ మార్కెట్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు అందరూ కూడా వచ్చి గురువారం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో జగన్మోహన్ రెడ్డి పరిపాలన లో లో ప్రజలు అందరికీ చాలా మంచి జరుగుతుందని ప్రజలందరూ కూడా చాలా ఆనందంగా ఉన్నామని తెలియజేస్తూ 35 వ వార్డు పేదల ప్రజా ప్రతినిధి స్థానిక 35 వ వార్డు వైసిపి కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు గారి సేవలను ప్రశంసిస్తూ వారందరూ కూడా పూలమాలలతో శాలువాలు వేసి సన్మానం చేసి జగన్మోహన్ రెడ్డి పరిపాలనపై కృతజ్ఞతలు తెలియజేశారు.

# దేశ జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీ వర్గాలకు జిల్లా కమిటీలు ఏర్పాటు



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : దేశ జనాభాలో అత్యధిక శాతం ఉన్నబీసీ వర్గాలకు జిల్లా కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని జాతీయ బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళ్ళరావు యాదవ్ తెలిపారు. విశాఖ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా డబ్బీరు కుమారస్వామి నియమితులయ్యారు. ఈ సందర్భంగా వీ జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూదేశంలో 56 శాతానికి పైగా ఉన్న సామాజికంగా, రాజకీయంగా, విద్యాపరంగా అభివృద్ధి జరగడం లేదన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం మాదిరిగా బీసీ అట్రాసిటీ చట్టం కూడా ఏర్పాటు చేయాలని, కేంద్ర మంత్రిత్వ శాఖలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంఘం విశాఖ జిల్లా అధ్యక్షుడు డబ్బీరు కుమార స్వామి మాట్లాడుతూ తనకు ఇంతటి బాధ్యతలు అప్పగించిన రాజ్యసభ సభ్యులు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య, రాష్ట్ర నాయకులకు కృత జ్ఞతలు తెలియజేశారు. విశాఖ జిల్లాలో బిసిలకు న్యాయం జరిగేలా తన వంతు పూర్తి కృషి చేస్తానన్నారు. అన్ని వర్గాల వారిని కలుపుకుంటూ వెళతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టేట్ మహిళా విభాగం ప్రెసిడెంట్ , రాష్ట్ర ఇన్చార్జి యలగాల నూకానమ్మ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వై నాగేశ్వరరావు యాదవ్, రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు లద్దిక మల్లేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల నరసింహారావు, విశాఖ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పితాని ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి వారణాసి అన్నాజీ రావు తదితరులు పాల్గొన్నారు.

# పోడుపట్టాలు మంజూరు చేయాలి



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ (విజయభాను న్యూస్) : పోడుపట్టాలు మంజూరు చెయ్యాలి పోడు పట్టలు యున్న గిరిజనులకు 150 రోజులు ఉపాది పనులు కల్పించాలిఉపాది పనులు బకాయిలు వెంటనే విడుదల చెయ్యాలి మంజూరైన వై,ఎస్,ఆర్ ఇల్లు కోలనిలు వెంటనే నిర్మించాలి. క॑రయి గూడ, తురాయిగుడ, హత్త గూడ, తుడుం, మాలివలస, మాలి సింగరం, మాలివలస, మంజగుడా, దొరవలస, గొంది వాల్స గ్రామంలో మరమ్మతులకు గురైన చెక్ డ్యాం లను వెంటనే నిర్మించి సాగునీటి సదుపాయాలు కల్పించాలి మంచినీటి కొళై మరమ్మతులు అయిన కరయిగూడ పై వీది, తురైగుడ వీడి,చినలభుడు,తుడుం,మంజగుడ, తదితర గ్రామాలకు మంచినీటి సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ ఇంటింటికి సీపీఎం.ప్రజలకోసం సీపీఎం కార్యక్రమంలో భాగంగ చినలభుడు చచివలయం వద్ద ధర్నా చెయ్యాడమైనద ధర్నా కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు కిల్లోసురేంద్ర, సీపీఎం మండలనాయకుడు పి.బలదేవ్ పాల్గొని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో....

పంచాయితీ సీపీఎం నాయకులు కె.మొద్దు. ఎల్.రత్నకుమారి,టి.కన్నయ్య ఎల్.సహదేవ్ మరియు పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

# పట్టాల పంపిణీతో పేదల కళ్ళల్లో వెలుగులు



గాజువాక (విజయభాను న్యూస్): పట్టాల పంపిణీతో పేదల కల సాకారం అవుతుంది అని విశాఖ జిల్లా ఇంచార్జి మంత్రి విడదల రజనీ అన్నారు. గాజువాక నియోజకవర్గ పరిధిలోని పేద లకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జీవీఎంసీ 65 వ వార్డు రాజీవ్ ఇండోర్ స్టేడియం ఆవరణలో గురువారం సాయం త్రం జరిగింది. నియోజకవర్గ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పేదల సంక్షేమాన్ని విస్మరిం చాయని అన్నారు.వైసీపీ ప్రభు త్వంలో ప్రతి పథకం పారదర్శకంగా అమలవుతున్నదని తెలిపారు. సంక్షేమానికి తూట్లు పొడవాలని చూసే చంద్రబాబు పగతికలలు కంటున్నాడని ఎద్దేవా చేసారు.టీడీపీ చేస్తున్నది మినీ మహానాడు కాదని మనుషుల్లేని మహానాడు అని ఆరోపించారు.పథకాలు అమలు కాకుండా ఏదో విధంగా అడ్డుతగులుతూ రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్న చంద్రబాబుకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున, ఎంపీ ఎంవివి సత్యనారాయణ,మాజీ ఎమ్మెల్యేలు తిప్పల గురుమూర్తి రెడ్డి,చింతలపూడి వెంకట్రామయ్య, నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డి,కార్పొరేటర్లు బొడ్డు నరసింహ పాత్రుడు, తిప్పల వంశీరెడ్డి,డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, మరికొంత మంది కార్పొరేటర్లు,వార్డు ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకటవ వార్డులో పాస్టిక్ వస్తువులపై అవగాహన



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : జీవీఎంసి భీమిలి జోన్ 1వ వార్డు చిట్టివలస శ్రీనివాస కల్యాణమండపంలో ఒకసారి మాత్రమే వినియోగించు ప్లాస్టిక్ వస్తువుల నిషేధం పై అవగాహన సదస్సు జోనల్ కమిషనర్ వెంకట రమణ, 1వ వార్డు వైకా పా సీనియర్ నాయ కులు అక్కరమాని రాము నాయుడు ఆధ్వ ర్యంలో నిర్వ హించారు.ఈ కార్య క్రమంలో వర్తకసంఘం ప్రతినిధులు దుర్గా మురళి ,ఆదిమూలం నాగరాజు, కిషోర్, దేముళ్ళు ,వైసీపి నాయ కులు జీరు సుజాత,తమ్మిన అశోక్,జీరు శ్రీను, ఎస్.ఐ మహాలక్ష్మి నాయుడు ,మున్సిపల్ సిబ్బంది, సచివాలయం శానిటేషన్ సిబ్బంది,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చేది టీడీపి ప్రభుత్వమే

## టియన్‌టియుసి ప్రధాన కార్యదర్శి పొన్నమల్ల కొండబాబు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : మినీ మహానాడు విజయోత్సవం పార్టీ శ్రేణుల్లో ఎనలేని ఆనందాన్ని కలిగించిందని అనకాపల్లి జిల్లా టియన్ టియుసి ప్రధాన కార్యదర్శి పొన్నమల్ల కొండబాబు అన్నారు. చోడవరంలో మినీ మహానాడు సక్సస్ పై గురువారం ఆయన విజయభాను విలేఖరుతో మాట్లా డుతూ వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడం తథ్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడే నని అన్నారు.

వైసీపి ప్రభుత్వం ఈ మూడు సంవత్సరాలలో చేసింది ఏమిలేదని, రాష్ట్రాన్ని అప్పులపాలు చేసారని ఆరోపించారు. మినీ మహానాడుకు పోటెత్తిన జనసంద్రం చూసి ప్రత్యర్ధులలో గుండెదడ మొదలైందన్నారు. యలమంచిలి ఎమ్మెల్యేగా ప్రగడ నాగేశ్వరరావు, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణం చేయడం తథ్యం అన్నారు.

# కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి



ములగాడ (విజయభాను న్యూస్ ): కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని హెచ్‌పిసిఎల్ యజమాన్యంను విశాఖ పార్లమెంట్ నియోజక వర్గం టిఎన్‌టి యూసి ప్రధాన కార్యదర్శి నక్క లక్ష్మణరావు డిమాండ్ చేసారు. హెచ్ పి సి ఎల్ సి గేట్ వద్ద గురువారం నిర్వహించిన కార్మిక సమావేశంలో స్థానికులకు ఉపాధి అవ కాశాలు కల్పించాలని పని చేస్తున్న కార్మికులకు ఇ ఎస్ ఐ, పి ఎఫ్ భద్రత పరికరాలు, కనీస వేతనాలు, ఓటి డబుల్, త్రాగు నీరు, భోజనం కాంటీన్ సదుపాయం, విశ్రాంతి సెడ్ లు, మరుగు దొడ్లు, పార్కింగ్ సదుపాయం కల్పించాలని హెచ్ పి సి ఎల్ యాజమాన్యం తో చర్చిస్తున్న విశాఖ పార్లమెంట్ టిఎన్‌టియూసి ప్రధాన కార్యదర్శి నక్క లక్ష్మణ రావు తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు ఆది , పొక్కల కృష్ణ ,విశాఖ జిల్లా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి తారక్ కార్మిక సోదరులు పాల్గొన్నారు.

# జనం కోసం ఇంటింటికి సీపీఎం కార్యక్రమం

భీమునిపట్నం(విజయభాను న్యూస్) : ఇంటింటికి సిపిఎం కార్యక్రమం మండలంలోని మూల కుద్దు గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు గ్రామంలో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఇంటింటికి తిరిగి గ్రామస్తులును అడిగి పరిష్కారం దిశగా ప్రయత్నిస్తామని చెప్పారు. కొత్త మూలకుద్దు గ్రామంలో గత 45 రోజుల నుండి మంచినీటి సమస్య తీవ్రంగా ఉందనీ, నీరు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారనీ చెప్పారు. సంబంధించిన అధికారులు వెంటనే తెలియజేస్తామని సిపిఎం నాయకులు గ్రామస్తులుతో చెప్పారు. అంతేకాదు ముఖ్యంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు ఉంటాయని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, దోమలు విపరీతంగా ఉన్నాయని ఈ సమస్యలపై కార్యక్రమాలు రూపొందించి అధికారులకు తెలియజేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా రవ్వ నర్సింగ్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పై అనేక అనేక భారాలు వేస్తుందని కరెంట్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలు, ఆస్తిపన్ను ,ఇంటి పన్ను, చెత్త పన్ను, రిజిస్ట్రేషన్ చార్జీలు, నిత్యావసర ధరలు పెంచుతూ పోతుందని ప్రజలందరూ ధరల పై ఆందోళన కు సిద్ధం అవ్వాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచి ప్రజలు నడ్డి విరుస్తోందని ఆంధ్రప్రదేశ్ రావలసిన ప్రత్యేక హెూదా, రైల్వే జోన్, పోలవరం ప్రాజెక్టు ,ఉత్తరాంధ్ర ప్యాకేజీ విభజన చట్టంలో ఉన్న అనేక అంశాలు రాష్ట్రానికి ఇవ్వకుండా మొండిచేయి చూపిస్తుందని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని చెప్పారు. ప్రజలంతా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై వ్యతిరేకతతో ఉన్నారని తమ తమ విధానాలు మార్చుకోకపోతే భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతారని రవ్వ నరసింగరావు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వై. చిట్టి బాబు జీరు అప్పల రెడ్డి, దామోదర బాబాజీ పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## పునర్జన్మవాదం లాంటి హిందూ మత భావాలు

భారతీయత అంటే భిన్న సంస్కృతుల, తాత్త్విక ధారల సమ్మేళనం, సహజీవనం అనేది మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రబోధం. 'మహాయాన సంప్రదాయాలలో విగ్రహారాధన, అవతారతత్వం, పునర్జన్మవాదం లాంటి హిందూ మత భావాలు చోటుచేసుకున్నవి. ఆదిశంకరుల గురువైన గౌడపాదాచార్యులు బౌద్ధ సంప్రదాయంచే ప్రభావితులైనట్లుగా చెప్పబడుట సువిదితాంశమే. ఆయన బుద్ధుడిని హైందవావతారంగా గుర్తించి ప్రస్తుతించారు... బౌద్ధ, జైన, హిందూ సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు చిరకాల సహజీవనం జరిపి ఎన్నెన్నో ఆదానప్రదానాలకు లోనైనవి.. ఆదిశంకరుల అనంతర కాలంలో బౌద్ధ జైనమతాలు రక్తపాత రహితంగా హిందూమత సంప్రదాయాలతో సమరసమైపోవడం కూడా ఒక అద్భుతావహ అనుభవము. అలాగే ఇస్లాం, క్రీస్తు, పారశీక మతాలు భారతీయతను సంతరించుకున్నవి... భాషా, ప్రాంత, మతమూలకమైన భావ వైవిధ్యాన్ని సమన్వయపరచి జాతీయ సమైక్యతలో వినియోగపడే దిశలో వాటిని మలుచుకునే ప్రక్రియ ఈ దేశానికి అనాది నుండి అలవడిందే' అని పీవీ వివరించారు. 'అనేక చారిత్రకాంశాలపై భిన్నాభిప్రాయాలున్నాయి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు... సింధులోయకు చెందే హరప్పా మొహంజదారో సంస్కృతి ద్రావిడులకు చెందినదా, ఆర్యులదా అంటూ వాదవివాదాలిప్పటికీ కొనసాగుతున్నవి' అని వివరిస్తూ- భారతీయ ప్రాచీనాంశాలపై విస్తృత పరిశోధనలు జరగాలని పీవీ సూచించారు.

మానస సరోవర యాత్ర తొలి బృందంలో పీవీ నరసింహారావు సోదరుడు మనోహర్‌రావు కూడా ఉన్నారు. ఈ పర్యటన అనంతరం ఆయన రాసిన 'కైలాస దర్శనం' పుస్తకానికి పీవీ రాసిన ముందు మాట.. కైలాస మానస సరోవర యాత్రను గురించిన ఈ గ్రంథంలో భారతీయ ప్రాచీన సంస్కృతికి చెందిన కొన్ని ముఖ్యాంశాల వివరణకు పూనుకొనడం జరిగింది. హిమాలయ మేరు పర్వతాలు, గంగా, యమునా, సింధూ నదులు, హిందూ దేవీ దేవతా గాథలకు చెందే పలు ప్రదేశాలు, అనేక ఋషుల ఆశ్రమ కేంద్రాలు, హిమాచల పరిసరాలలోని ఎన్నో పవిత్ర స్థలాలు పేర్కొనబడ్డాయి. వైదిక సంస్కృతి, జైన, బౌద్ధ సంస్కృతి, పౌరాణిక సంస్కృతి అనే మూడు శాఖలు కూడా భారతదేశానికి చెందినవే. ఈ మూడు సంస్కృతులు కూడా విశ్వవ్యాప్తంగా ప్రభావం వేసినవి. మానవ నాగరికతా వ్యాప్తికి అసాధారణ పాత్ర వహించినవి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్ర కారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు. ఈ సుదీర్ఘ వివాదంపై ఇతోధిక పరిశోధన కావలసి వుంది.

గత రెండు శతాబ్దాలలో పాశ్చాత్య విద్వాంసుల ఆధిక్యత మన విజ్ఞాన విద్యారంగాలలో విరివిగా కొనసాగినది. ఆ ప్రభావం నేటికీ కొనసాగుతూనే ఉంది. విదేశీ పరిపాలనలో, సంస్కృతీ విజ్ఞానరంగాలలో కొన్ని నియంతృత్వ ధోరణులు అమలైనవి. దివ్య జ్ఞాన సమాజానికి చెందిన మేడం బ్లావైట్స్కీ, అనీ బిసెంటు, మిస్టర్ జడ్జిలాంటి వారు తమకు విశ్వాంతరాళాల నుంచి కుతుమి, మోర్యాయనే (బౌద్ధ) దివ్యాత్మల నుంచి దివ్య సందేశాలు వస్తుంటాయని చెపితే, నిజమే కాబోలుననుకొని విశ్వసించినవారు అనేకులున్నారు. తుదకు అదంతా బూటకమని కీ.శే.జిడ్డు కృష్ణమూర్తిగారు ఖండించిన విషయం సువిదితాంశమే. బ్రిటీషు హయాంలో ఇలాంటి ఉదంతాలు అనేకం జరిగినవి.

# టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించిన చంద్రబాబు



బండారు సత్యనారాయణమూర్తి, మంత్రులు నిమ్మకాయల చినరాజప్ప, అయ్యన్నపాత్రుడు, టిడిపి మీడియా కో ఆర్డినేటర్ కొణతాల వెంకటరావు, కొణతాల నూకునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు తీపి కబురు

మార్కుల కంటే తక్కువ వచ్చిన ఏదైనా రెండు సబ్జెక్ట్‌లకు సప్లిమెంటరీలో బెటర్‌మెంట్ రాసే అవకాశమిస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకుగాను సబ్జెక్ట్‌కు 500 రూపాయల చొప్పున రెండు సబ్జెక్ట్‌లకు 1000 రూపాయిల ఫీజుగా నిర్ణయించింది.

# ఏయూతో సైనిక్ వెల్ఫేర్ ఎంఓయూ

## ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసిన సంస్థల ప్రతినిధులు




ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో కేంద్రీయ సైనిక్ బోర్డుకు అనుబంధంగా పనిచేసే రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ అవగాహన ఒప్పందం చేసుకున్నారు. అర్హులైన విశ్రాంత సైనికోద్యోగులకు బిపిఇడి డిగ్రీలను అందించే దిశగా ఈ ఒప్పందం చేసుకున్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, జిల్లా సైనిక్ వెల్ఫేర్ అదికారి కెప్టెన్ డాక్టర్ పి.సత్య ప్రసాద్‌లు సంతకాలు చేశారు. సైనికోద్యోగులు పదవీ విరమణ చేసిన తరువాత నూతన ఉపాధి అవకాశాలను సాధించడానికి ఈ సర్టిఫికేట్ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్, కల్నల్ వెంకట గణపతి, కమాండర్ ఎం.ప్రేమంజిత్ మెహతా, ఫృద్వీఠాకూర్, వినిత్ కుమార్, విజయ్ యాదవ్, ఉజ్వల్ కుమార్ ఘటక్ తదితరులు పాల్గొన్నారు.

# సమయం

## 'మహిమలు'

చతుర్ధశ భువన భారాన్ని
లోకహితం కొరకు మోయు ఆదిశేషుడు
ఆదిశేషుడను అవలీలగా
మూపున వహించు ఆది కూర్మమూర్తి
సముద్రమున కృంగిన భూమాతను
కొరలతో పైకెత్తి లోక హితం
గావించిన శ్రీ మహా విష్ణువు
లోక కంటకులను సంహరించి
దుష్టశిక్షణ, శిష్ట రక్షణ, సాధుజన సంరక్షణ
దశావతారాల రూపంలో గావించిన శ్రీహరి
మహాత్ముల మహిమలు అనంతం

... కవిత రచన
సి.ప్రతాప్

# పంచాంగం

మాసం : జ్యేష్ట; తిథి : తదియ రా.9.11; ఆర్ద్ర ప.1.48; తె.వ.3.04ల 4.51.

గురువారం 02-06-2022

a **మేషం** : సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది.

b **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయం లోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహ మార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

c **మిథునం** : ఎల్‌ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం.

d **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది.

e **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

f **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి.

g **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం.

h **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి.


i **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు.

j **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్య లెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు.

k **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావ లసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి.

L **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయం లోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి.

# ర్యాలి క్షేత్రానికి అందుకే ఆ పేరు వచ్చిందట!




శ్రీమహావిష్ణువు లోక కల్యాణం కోసం ధరించిన రూపాలలో జగన్మోహిని రూపం ఒకటి. దేవతల నుంచి అమృతాన్ని దక్కించుకోవడానికి అసురులు ప్రయత్నిస్తూ వుండగా, వాళ్లకి అమృత భాండం చిక్కకుండా చేయడం కోసం స్వామి జగన్మోహిని రూపాన్ని ధరించాడు. అలా స్వామి తాను అనుకున్న కార్యాన్ని పూర్తిచేసిన తరువాత, పరమశివుడి కంటపడతాడు. జగన్మోహిని సౌందర్య విశేషం సదాశివుడిని ఆశ్చర్యచకితుడిని చేస్తుంది. విష్ణు మాయ కారణంగా ఆకర్షితుడైన శివుడు .. జగన్మోహినిని అనుసరి స్తాడు. ఆయన వెంబడిస్తుండటం గమనించిన జగన్మోహిని తన నడక వేగాన్ని పెంచుతుంది. అలా హడావిడిగా ఆమె వెళుతూ వుండగా ఆమె తలలో తురుముకున్న పుష్పం ఒకటి 'రాలి' పడిపోతుంది. లోక కల్యాణం కోసం వచ్చిన జగన్మోహిని తలలోని పుష్పం 'రాలి' పడిన ప్రదేశం కనుక, ఈ ప్రదేశానికి 'ర్యాలి' అనే పేరు వచ్చిందననేది ఒక కథగా చెబుతారు. ఒకే మూలమూర్తికి ముందు భాగంలో కేశవస్వామి దర్శనమిస్తూ ఉండగా, వెనుక భాగంలో జగన్మోహిని రూపం కనిపిస్తుంది. తూర్పుగోదావరి జిల్లాలోని ఆత్రేయపురం మండలం పరిధిలో ఈ క్షేత్రం అలరారుతోంది. అత్యంత ప్రాచీనమైన ఈ క్షేత్రాన్ని దర్శించడం వలన, విశేషమైన ఫలితాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు.

# చెన్నకేశవస్వామి మహిమ!



శ్రీమహావిష్ణువు .. శ్రీచెన్నకేశవస్వామిగా ఆవిర్భవించిన క్షేత్రాలలో ఒకటిగా 'ఉల్లిపాలెం' కనిపిస్తుంది. కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని మహిమాన్వితమైన క్షేత్రాలలో ఇది ఒకటిగా వెలుగొందుతోంది. 'నగరం' మండలంలోని ఈ క్షేత్రంలో శ్రీ భూ నీలాదేవి సమేత చెన్నకేశవస్వామి పూజాభిషేకాలు అందుకుంటూ వస్తున్నాడు. ఇక్కడ స్వామి కొలువుదీరడం వెనుకనే ఆయన మహిమ ఎంతటిదో తెలుస్తుంది. పూర్వం ఇక్కడి గ్రామంలోని జమీందారుకి కలలో స్వామివారు కనిపించి తన జాడ తెలియజేసి, తనని ఈ గ్రామంలో ప్రతిష్ఠించి పూజించమని చెప్పాడట. అయితే ఇది సాధారణమైన కలే అనుకుని ఆయన తన దైనందిన కార్యక్రమాల్లో నిమగ్నమై వున్నాడు. దాంతో మరుసటి రోజు రాత్రి ఆయనకి స్వామి మళ్లీ స్వప్నంలో కనిపించడమే కాకుండా, తాను చెప్పిన విషయాన్ని మరోమారు గుర్తుచేశాడట. అంతేకాకుండా వెంటనే తన మూర్తిని ఆ గ్రామానికి తరలించమంటూ తట్టి లేపాడట. అప్పుడు ఆయన ఆ పనికి పూనుకుని 'అల్లపర్రు'లోని స్వామివారి ప్రతిమను 'ఉల్లిపాలెం' చేర్చారట. అలా స్వామి తమ గ్రామానికి కోరి వచ్చాడు కనుక, ఇక్కడి ప్రజలంతా స్వామిని తమ ఇష్టదైవంగా భావిస్తుంటారు. అనునిత్యం ఆ స్వామిని కొలుస్తూ తరిస్తుంటారు.



గురువారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారులు సజ్జల రామకృష్ణ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో పుష్పగుచ్ఛం ఇచ్చి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డు అప్పల నాయుడు. బడుగు బలహీనవర్గాలవారికి ప్రభుత్వ సహకారం మి ద్వారా ఎల్లప్పుడూ అండగా ఉండాలని, దుర్గమ్మ తల్లి దీవెనలు మీకు, మీ కుటుంబానికి నిండుగా ఉండాలని కోరుకున్నారు.

# ఉచితంగా కళ్లద్దాల పంపిణీ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : శ్రీ స్వామి వివేకానంద సంస్థ వారు నిర్వహించిన, ఉచిత కంటి వైద్య శిబిరం లో, కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి, శంకర్ ఫౌండేషన్ వారి సహకారంతో, ప్రముఖ సంఘ సేవకులు, శ్రీ ద్రోణంరాజు శ్రీవాత్సవ గారు, చేతుల మీదగా, ఆపరేషన్ చేసుకున్న పేషెంట్లకు ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు గారు, సంస్థ గౌరవ సభ్యులు, పోతురాజు గారు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## అమేజాన్ పే ద్వారా డిజిటల్ చెల్లింపులు ఆమోదించిన 85 లక్షలకు పైగా చిన్న మరియు మధ్యస్థ వ్యాపారాలు

విశాఖపట్నం : అమేజాన్ ఇండియా వారి ప్రయత్నంలో భాగంగా 85 లక్షలకు పైగా ం ఆఫ్ లైన్ స్మాల్ బిజినెస్ యజమానులు మరియు ఔత్సాహికులకు తమ డిజిటల్ చెల్లింపుల మౌలిక సదుపాయంతో సాధికారత కల్పించినట్లుగా అమేజాన్ ప్రకటించింది. మహేంద్ర నెరూర్కర్, సీఈఓ %డ% వీపి, అమేజాన్ పే ఇండియా ఇలా అన్నారు, “ఎస్ఎంబీలు భారతదేశపు ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలుస్తాయి. ఆఫ్ లైన్ వ్యాపారులకు సాధికారత కల్పించడం, తమ వ్యాపారాలు విస్తరించడానికి అవకాశాలు కేటాయించడం, తమ డిజిటల్ ప్రయాణాన్ని ఆరంభించే పలు ఇతర టచ్-పాయింట్స్ లో తమ చెల్లింపు అనుభవాన్ని పెంచడమే మా లక్ష్యం. ఈ మైలురాయి భారతదేశంలో 85 లక్షలు ం ఎస్ఎంబీలు మా పై ఉంచిన నమ్మకానికి నిదర్శనం, ఇందుకు మేము ఎంతో సవినయంగా ఉన్నాము. సమగ్రమైన చొరవలు తీసుకు రావడానికి, భారతదేశం చెల్లింపుల విధానాన్ని మార్చడానికి, ఎస్ఎంబీలు కోసం చెల్లింపు ఆమోదం యొక్క వ్యవస్థను ప్రేరేపించడానికి మేము మా ప్రయత్నాలలో దృష్టిని కేంద్రీకరించడాన్ని కొనసాగిస్తాము.

# ఉద్యోగుల కుటుంబాలకు బాసటగా నిలిచిన

## మెట్రోకమ్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత





పరవాడ (విజయభాను న్యూస్) : మెట్రోకమ్ ప్రవేట్ లిమిటెడ్ పనిచేస్తూ ఇటీవలే అనకాపల్లి వద్ద జరిగినరోడ్డు ప్రమాదంలో మరణించిన మెట్రోకమ్ ఉద్యోగుల కుటుంబాలుకు బాసటగా మెట్రోకమ్ ప్రైవేట్ లిమిటిడ్ అదినేత డాక్టర్ నందెపు వెంకటేశ్వరరావు (బాలాజీ)నిలిచి మానవత్వం చాటుకున్నారు, తూర్పుగోదావరి జిల్లా పెద్దపుడి మండలంలోని సంపర గ్రామ పంచాయితీ కి చెందిన వెలుగుబాట్ల వీర వెంకట దుర్గ ప్రసాద్ తండ్రి విష్ణు మూర్తి, యు కొత్తపల్లి మండలంలోని, యండపల్లి గ్రామ పంచాయతీ కి చెందిన స్వామిరెడ్డి ఏలీయా తండ్రి శేషులు మరియు కిర్లంపూడి మండలం లోని వెలంక గ్రామా పంచాయతీ కి చెందిన శెట్టి సతీష్ తండ్రిలేటు చక్ర రావు లు మెట్రోకామె ఎపిఐప్రేవేట్ లిమిటెడ్ విశాఖపట్నం యూనిట్ 4 లో గడిచిన 2 సం” లాగా పని చేస్తున్నారు. గడిచిన మార్చి నెలలో అనకాపల్లి వద్ద రోడ్ ఆక్సిడెంట్ లో ప్రమాదవశాత్తు మరణించగా, వారి వారి కుటుంబాలకు మెట్రోకామ్ వ్యవస్థాపకులు, చైర్మెన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, డాక్టరు నందెపు వెంకటేశ్వర రావు బాసటగా నిలిచి ఒక్కొక్క కుటంబానికి 11,00,000 రూపాయాలును ఆర్థిక సహాయని గ్రాంట్ చేసి సమాజ సేవలో తనకు తానే మేటి గా మరొక్క సారి నిలుస్తూ బాధిత కుటుంబలకి అండ గా నిలిచారు, ఈ ఆర్థిక సహాయాన్ని డిడి ల రూపం లో గ్రామ పెద్దలు సమక్షంలో అందజేసారు. ఈకార్యక్రమంలో యూనిట్ ప్లాంట్ హెడ్ దుర్గారావు, వివిధ డిపార్ట్మెంట్ హెడ్స్, హెచ్ అర్ డిపార్ట్మెంట్ వారు, వారి వారిగ్రామ పెద్దలు మరియు కుటుంబ సభ్యులు తథితర్లు పాల్గొన్నారు.

# ప్రతీ గ్రామానికి త్రాగునీరు ఇవ్వాలి

## బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి రాజు



అనంతగిరి (విజయభాను న్యూస్) అల్లూరి సీతారామరాజు జిల్లా అనంత గిరి మండలం వాలాసి పంచాయతీ చప్పన్ గడ్డ గ్రామము కేంద్ర ప్రభుత్వము జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి గ్రామం నకు ప్రతీ కుటుంబం నకు మంచినీళ్లు ఉండా లని కేంద్రము భావించిన గ్రామాలకు శూన్యంగా మారింది మండల ప్రధాన కార్యదర్శి శెట్టి రాజు డిమాండ్ చేశారు చప్పన్ గడ్డ గ్రామస్తులు కొండల నుంచి వర్షం కురిస్తే బురద నీళ్లు తాగుతున్నారు పైపుల్లో వచ్చిన మీరు నిలువ ఉంచడానికి కూడా హుండీ లేని పరిస్థితి బ్యాంకు లేని పరిస్థితిగా మారింది ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగాలు చూసి చూసి రోడ్డు లో ఉన్న థాంక్యూ శూన్యంగా మారింది చప్పాన్ గడ్డ గ్రామస్తులు ఓటు గెలిపించడమే కానీ ఏ ప్రయోజనం లేకుండా పోయింది ప్రజా ప్రతినిధులు ధీటుగా పరిష్కారము చేయాలి స్వతంత్రము 74 వేల గడిచినా రోడ్డు పక్కన ఉన్న నీళ్లు చూడకుండా ప్రజా ప్రతినిధులు వెళ్ళిపోతున్నారు అధికారంలో ఉన్న వైసిపి సిపిఎం దేనికి ప్రధానంగా బాధ్యతలు తీసుకోవాలి అనంతగిరి మండలంలో కనీసం ఒక 70 గ్రామాలు నీళ్లు మరి రోడ్డు లేని పరిస్థితి ఏర్పడింది

ఆ ఊరు వెళ్లి ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగస్థులు. సమస్యలను పరిష్క రించడానికి కృషి చేయాలని మండల ప్రధాన కార్యదర్శి శెట్టి రాజు కిషన్ మోర్చా అధ్యక్షుడు అడ్డాల సోమరాజు యువ మోర్చా ప్రధాన కార్యదర్శి సమర్డీ రామస్వామి మండల ఉపాధ్యక్షుడు వంతల అప్పన్న రాములుకోరడం జరిగినది.

# నివేదిక బయటపెట్టకుండా సీడ్స్ కంపెనీ తెరవడం అన్యాయం

అచ్యుతాపురం (విజయభాను న్యూస్ ) : బ్రాండిక్స్ అపెరల్ సిటీలోని సీడ్స్ గ్యాస్ లీకేజీపై ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ, జాయింట్ కమిటీ నివేదిక బయటపెట్టకుండా కంపెనీ తెరవడంపై సిఐటియు అనకాపల్లి జిల్లా కమిటీ తీవ్ర అభ్యంతరం తెలిపింది. విధుల్లో కార్మికులకు ఏ ప్రమాదం జరిగినా అందుకు పూర్తి బాధ్యత యాజమాన్యం వహించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు ఆర్.రాము గురువారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. బాధితుల ఆరోగ్యం మెరుగుపడకుండా బలవంతంగా పనుల్లోకి తీసుకోవడం సరికాదని పేర్కొన్నారు. సీడ్స్ సహా అపెరల్ కంపెనీల్లో కార్మికులకు పూర్తి భద్రత, రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యం కుదుటపడని కార్మికులకు జీతంతో కూడిన సెలవులు మంజూరుచేయాలన్నారు .

అలాగే మత్స్యకార నాయకులు మేరుగు రాజుబాబు సీడ్స్ కంపెనీ తెరవడం అన్యాయమన్నారు . ప్రమాదంపై నివేదిక బహిర్గతం చేసి పని ప్రదేశంలో భయం లేకుండా చూడాలన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు

# బకాయి ఉన్న హెల్త్ అలవెన్స్ ఇచ్చి దానిని కొనసాగించాలి





గాజువాక (విజయభాను న్యూస్): గాజువాక జోన్ - 6, జీవీఎంసీ 68వ వార్డు పారిశుద్ధ కార్మికుల జనరల్ బాడీ సమావేశం గురువారం జరిగింది. జోన్ సిఐటియు నాయకులు గొలగాని అప్పారావు, మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు బకాయి ఉన్న హెల్త్ అలవెన్స్ ఇచ్చి దానిని కొనసాగించాలి, కనీస వేతనం 26,000/- ఇవ్వాలి. ఆఫీస్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ / అవుట్సో ర్సింగ్ కార్మికులు ఇతర ఇంజనీరింగ్ కార్మికులు పార్కులలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం జీవో నెంబర్ 7 అమలు చేయాలి పెండింగ్లో ఉన్న డెత్, సిక్, 60ం, లాంగ్ ఆప్సెంట్ పోస్టు భర్తి చేసి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలి అని అన్నారు. తదితర డిమాండ్ల సాధనకై జూలై 1 తర్వాత సమ్మెకు సిద్ధమవుతున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో నాగరాజు, రాము, గణేష్, లక్ష్మణ రావు, సి.మీనాక్షి, రామలక్ష్మి, పాల్గొన్నారు.

# రామన్ ఆశయ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు



గాజువాక (విజయభాను న్యూస్): దివంగత డాక్టర్ కెవి రామన్ పేద వర్గాలకు అందించిన సేవా స్ఫూర్తితో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సింహగిరి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కె. జమున రాణి,చైర్మన్ డాక్టర్ కెవిఎస్ కల్యాణ్ తెలిపారు.ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కెవి రామన్ 4 వ వర్ధంతి సందర్భంగా గాజువాక,సాయిరామ్ నగర్ లోని ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సామాజిక సేవే ధ్యేయంగా ట్రస్ట్ పనిచేస్తుందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాలకూ సేవలను విస్తరించినట్లు చెప్పారు.పేదలు,ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వైద్య సేవల విషయంలో ఇబ్బందులు పడుతున్న సందర్భంలో వారికి తోడ్పాటునందిస్తున్నట్లు తెలిపారు.రామన్ పేదల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు కుటుంబ సభ్యులంతా కృషి చేస్తామన్నారు. నిస్వార్థంగా పేదలకు వైద్య సేవలు అందించిన గొప్ప వ్యక్తి రామన్ అని కొనియాడారు.కార్యక్రమంలో ఇంటక్ జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్,ట్రస్ట్ సభ్యురాలు డాక్టర్ సంగీత లక్ష్మీ,మంత్రి శంకర్ నారాయణ,మంత్రి నరసింహ మూర్తి,బాలు తదితరులు పాల్గొన్నారు.

# శిష్టకరణం విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఈ విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన శిష్టకరణం విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కా రాలకు ఎంపిక చేయడమైంది. ఇందులో 30 మంది విద్యార్థులను కమిటీ ఎంపిక చేసింది.ఈ జాబితాను శిష్టకరణం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమహంతి నాగమణి చేతుల మీదుగా నిర్వాహకులు విడుదల చేయించారు.పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనపరిచి 551 మార్కుకు పైన సాధించిన విద్యార్థిని విద్యా ర్థులకు ఈ నెల జూన్ 19వ తేదీ సాయంత్రం నాలుగు గంటల నుంచి 6 గంటలు విజయనగరంలోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగే కార్యక్రమంలో ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మరియు ఇతర ముఖ్య నాయకులు చేతుల మీదుగా విద్యార్థులకు వెయ్యి నూటపదహార్లు నగదు బహుమతి మరియు ఒక మెమెంటో ఒక ప్రశంసా పత్రం ఇచ్చి గౌరవిస్తామని సంస్థ నిర్వా హకులు మానాపురం సురేష్ కుమార్ వేణు, వీరబాబు, బెహరా రాజేష్ కుమార్ తెలియజేశారు.

చిన్నారులు చూపిన ప్రతిభ అసామాన్యమని ఈ విధంగా విద్యార్థులు మంచి మార్కులు సాధించడానికి దోహద పడ్డ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినంద´నీయులని రాష్ట్ర శిష్టకరణం కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమహంతి నాగమణి మీడియా ప్రతినిధులతో అన్నారు.

# పాత ఇనుప విద్యుత్ స్తంభాలు మార్పు

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : జీవీఎంసీ భీమిలీ జోన్ 3వ వార్డ్ కొంకి వీధిలో పాత ఇనుప విద్యుత్ స్తంభాలు ఉండగా వాటివల్లన ఎర్త్ వచ్చి షాక్ కొడుతుంది అని స్థానిక వైసిపి నాయకులు అనపర్తి సూర్య ప్రకాష్, కొంకి వెంకటేష్ ఆసమస్య శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు గకి తెలిపారు ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించమని కోరగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలిచారు వెంటనే అధికారులు ఐరన్ స్తంభాలు ఉన్న వాటి స్థలంలో సిమెంట్ స్తంభాలు మార్చారు.


# కారు ఢీకొని వ్యక్తికి గాయాలు

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : కారు ఢీకొని వ్యక్తికి గాయాలయ్యాయనీ భీమిలి పోలీసులు చెప్పారు. తగరపు వలస,దగ్గర వలందపేటలో నివాసం ఉంటున్న నగిరెడ్ల శంకర్ మంగళవారం రాత్రి వలందపేట ఎన్ హెచ్ 5 రోడ్డు క్రాస్ చేస్తుండగా శ్రీకాకుళం నుంచి విశాఖ వెలుతున్న కారు ఢీకొనడంతో బలమైన గాయాలయ్యాయనీ తెలిపారు. దాంతో క్షతగాత్రుడుని చికిత్సనిమిత్తం ఎన్ ఆర్ ఐ కి తరలించారు. దీనిపై బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసును హెడ్ కానిస్టేబుల్ ఎం. వెంకటరావుకు అప్పజెప్పారు.

# జీవో-117రద్దు కోరుతూ డీఈవో కార్యాలయం ఎదుట ధర్నా

కాకినాడ : విద్యారంగంలో రేషనలైజేషన్ అమలు చేస్తు ప్రభుత్వం ఇచ్చిన జీవో-117 వ్యతిరేకిస్తూ గురువారం కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట ఉపాధ్యా యులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు జి. ప్రభాకర వర్మ మాట్లాడుతూ జీవో -117 రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఉన్నత పాఠశాలలో 3,4,5 తరగతులు విలీనం ఆపాలని, తెలుగు, ఆంగ్ల మాధ్యమాలు కొనసాగిం చాలని అన్నారు. నూతన విద్యా విధానం రద్దు చేయాలని అన్నారు.తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలన్నారు. కార్యక్రమంలో యుటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ. ప్రభాకర వర్మ, ఎస్టీయూ నాయకులు పి.సుబ్బరాజు, ప్రధానోపాధ్యాయులు సంఘ అధ్యక్షుడు సిహెచ్ రవి, పీడీ, పిఈటి ప్రతినిధి లంక జార్జ్, ఏపీ టీఎఫ్ నుంచి కె.సుబ్రహ్మణ్యం, వై.వెంకటరాజు,మోర్త శ్రీనివాస్, కెవి నాగేశ్వరరావు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఔషధాల పుంత.. ‘చింత’



చింత, సీమచింత మన సామాజిక వృక్షాలు. బంజర భూములు, అటవీ భూముల్లోనూ, చిత్తడి నేలల్లోనూ పెరిగే చెట్లివి. ఆలనా పాలనా లేకపోయినా, నీటివనరు లేకపోయినా తట్టుకుని పెరిగే చెట్లివి. ఇవి వందల సంవత్సరాలు మనగలుగుతాయి. మనం వంటల్లో ఉపయోగించే చింతపండు ఈ చింతకాయల నుంచే వస్తుంది. దీన్ని ‘భారతదేశపు ఖర్జూరం’ అంటారు. ఇది ఫాబేసి కుటుంబంలో సిసాల్పినాయిడే ఉపకుటుంబానికి చెందినది. దీని శాస్త్రీయనామం టేమరిండస్ ఇండికా. కొద్దిగా వగరు, ఇంకొద్దిగా తీపి ఉండే రింగు రింగులు తిరిగిన సీమచింతను జంగిల్ జిలేబి అంటారు. ఎన్నో ఔషధ గుణాలు కలిగిన సీమచింతలో క్యాల్షియం, ఫాస్పరస్, ఐరన్, నియాసిన్, విటమిన్ ‘సి’లు పుష్కలంగా ఉంటాయి. సీమచింత చెట్టుకి నిండా ముళ్లుంటాయి. వీటి ఆకుల్ని మేకలు, గొర్రెలు బాగా తింటాయి. అయితే ఇటీవల కాలంలో ఈ మొక్కల సంతతి తరిగిపోవడంతో అంతరించిపోతున్న జాబితాలోకి జీవవైవిధ్య మండలి చేర్చింది. ఒక్కో చెట్టు 50 అడుగుల ఎత్తు వరకూ పెరుగుతుంది.

చింత, సీమచింత మన సామాజిక వృక్షాలు. బంజర భూములు, అటవీ భూముల్లోనూ, చిత్తడి నేలల్లోనూ పెరిగే చెట్లివి. ఆలనా పాలనా లేకపోయినా, నీటివనరు లేకపోయినా తట్టుకుని పెరిగే చెట్లివి. ఇవి వందల సంవత్సరాలు మనగలుగుతాయి. మనం వంటల్లో ఉపయోగించే చింతపండు ఈ చింతకాయల నుంచే వస్తుంది. దీన్ని ‘భారతదేశపు ఖర్జూరం’ అంటారు. ఇది ఫాబేసి కుటుంబంలో సిసాల్పినాయిడే ఉపకుటుంబానికి చెందినది. దీని శాస్త్రీయనామం టేమరిండస్ ఇండికా. కొద్దిగా వగరు, ఇంకొద్దిగా తీపి ఉండే రింగు రింగులు తిరిగిన సీమచింతను జంగిల్ జిలేబి అంటారు. ఎన్నో ఔషధ గుణాలు కలిగిన సీమచింతలో క్యాల్షియం, ఫాస్పరస్, ఐరన్, నియాసిన్, విటమిన్ ‘సి’లు పుష్కలంగా ఉంటాయి. సీమచింత చెట్టుకి నిండా ముళ్లుంటాయి. వీటి ఆకుల్ని మేకలు, గొర్రెలు బాగా తింటాయి. అయితే ఇటీవల కాలంలో ఈ మొక్కల సంతతి తరిగిపోవడంతో అంతరించిపోతున్న జాబితాలోకి జీవవైవిధ్య మండలి చేర్చింది. ఒక్కో చెట్టు 50 అడుగుల ఎత్తు వరకూ పెరుగుతుంది.

ముళ్లు లేని సీమచింత



సీమచింత చెట్టు అనగానే దాని నిండా ముళ్లు ఉంటాయి. జంగిల్ జిలాబీ డ్వార్ఫ్ రకానికి చెందిన ఈ మొక్క ఎన్నో వింతలు, మరెన్నో విశేషాలు కలిగి ఉంది. ఈ చెట్టుకి ముళ్లు ఉండవు. మామూలు చింతచెట్టు ఆకులు పచ్చగా ఉంటాయి. కానీ ఈ చెట్టు ఆకులు తెల్లగా, కాస్త ఎర్రని, పచ్చని బొట్లతో ఉంటుంది. చెట్టు మూడు లేదా నాలుగడుగులు ఎత్తు వరకూ పెరుగుతుంది. చిన్ని చిన్ని కాయలు కాస్తుంది. మొక్క కాంతివంతంగా అందంగా ఉంటుంది. దీని ధర కూడా ఎక్కువే! దీన్ని ఎక్కువగా కుండీల్లో ఆరు బయట పెంచుతారు.

చింత, సీమచింత మన సామాజిక వృక్షాలు. బంజర భూములు, అటవీ భూముల్లోనూ, చిత్తడి నేలల్లోనూ పెరిగే చెట్లివి. ఆలనా పాలనా లేకపోయినా, నీటివనరు లేకపోయినా తట్టుకుని పెరిగే చెట్లివి. ఇవి వందల సంవత్సరాలు మనగలుగుతాయి. మనం వంటల్లో ఉపయోగించే చింతపండు ఈ చింతకాయల నుంచే వస్తుంది. దీన్ని ‘భారతదేశపు ఖర్జూరం’ అంటారు. ఇది ఫాబేసి కుటుంబంలో సిసాల్పినాయిడే ఉపకుటుంబానికి చెందినది. దీని శాస్త్రీయనామం టేమరిండస్ ఇండికా. కొద్దిగా వగరు, ఇంకొద్దిగా తీపి ఉండే రింగు రింగులు తిరిగిన సీమచింతను జంగిల్ జిలేబి అంటారు. ఎన్నో ఔషధ గుణాలు కలిగిన సీమచింతలో క్యాల్షియం, ఫాస్పరస్, ఐరన్, నియాసిన్, విటమిన్ ‘సి’లు పుష్కలంగా ఉంటాయి. సీమచింత చెట్టుకి నిండా ముళ్లుంటాయి. వీటి ఆకుల్ని మేకలు, గొర్రెలు బాగా తింటాయి. అయితే ఇటీవల కాలంలో ఈ మొక్కల సంతతి తరిగిపోవడంతో అంతరించిపోతున్న జాబితాలోకి జీవవైవిధ్య మండలి చేర్చింది. ఒక్కో చెట్టు 50 అడుగుల ఎత్తు వరకూ పెరుగుతుంది.



తియ్యని చింత..

చింతకాయ ఆ పేరు చెప్పగానే పుల్లని రుచి మదిలో కదలాడి నోరూరుపోతుంది. అలాంటి చింతకాయలు మధురమైన తీపి రుచిలో కాస్తాయంటే చాలా మందికి ఆశ్చర్యమే. స్వీట్ టేమరిండ్ పేరుతో పిలిచే ఈ తియ్య చింత లోపలి గుజ్జు భాగం ఎర్రగా ఉంటుంది. పండితే మరింత తీపి ఉంటుంది. ఈ మొక్కలు నాటిన నాలుగేళ్లకే కాయలు కాస్తాయి. పెద్దసైజు కుండీల్లో కూడా వీటిని పెంచుకోవచ్చు.

చింత, సీమచింత మన సామాజిక వృక్షాలు. బంజర భూములు, అటవీ భూముల్లోనూ, చిత్తడి నేలల్లోనూ పెరిగే చెట్లివి. ఆలనా పాలనా లేకపోయినా, నీటివనరు లేకపోయినా తట్టుకుని పెరిగే చెట్లివి. ఇవి వందల సంవత్సరాలు మనగలుగుతాయి. మనం వంటల్లో ఉపయోగించే చింతపండు ఈ చింతకాయల నుంచే వస్తుంది. దీన్ని ‘భారతదేశపు ఖర్జూరం’ అంటారు. ఇది ఫాబేసి కుటుంబంలో సిసాల్పినాయిడే ఉపకుటుంబానికి చెందినది. దీని శాస్త్రీయనామం టేమరిండస్ ఇండికా. కొద్దిగా వగరు, ఇంకొద్దిగా తీపి ఉండే రింగు రింగులు తిరిగిన సీమచింతను జంగిల్ జిలేబి అంటారు. ఎన్నో ఔషధ గుణాలు కలిగిన సీమచింతలో క్యాల్షియం, ఫాస్పరస్, ఐరన్, నియాసిన్, విటమిన్ ‘సి’లు పుష్కలంగా ఉంటాయి. సీమచింత చెట్టుకి నిండా ముళ్లుంటాయి. వీటి ఆకుల్ని మేకలు, గొర్రెలు బాగా తింటాయి. అయితే ఇటీవల కాలంలో ఈ మొక్కల సంతతి తరిగిపోవడంతో అంతరించిపోతున్న జాబితాలోకి జీవవైవిధ్య మండలి చేర్చింది. ఒక్కో చెట్టు 50 అడుగుల ఎత్తు వరకూ పెరుగుతుంది.

మద్దిరెడ్డి చింత.. : ప్రస్తుత మార్కెట్లో అత్యంత గిరాకీ ఉన్న సరికొత్త చింత ఇది. థాయిలాండ్ రకానికి చింత చాలా పుల్లగా ఉంటుంది. దీన్నే జైయింట్ టేమిరిండ్ అని కూడా పిలుస్తారు. కాయలు చాలా పెద్దగా ఉంటాయి. కేవలం ఆరే ఆరు కాయలు కేజీ తూగెస్తాయి. నాటిన మూడేళ్లలో కాపుకొచ్చేస్తాయి. ఐదడుగుల చెట్టే కాపు కాసేస్తుంది. చెట్టు పొడవుగా కాకుండా గుబురుగా పెరుగుతుంది. ఎకరాకు 90 నుంచి 100 మొక్కలు వేసుకుని, పంట పండించుకోవచ్చు. ఎర్రనేలలో మరీ బాగా పెరుగుతాయి.చింత, సీమచింత మన సామాజిక వృక్షాలు. బంజర భూములు, అటవీ భూముల్లోనూ, చిత్తడి నేలల్లోనూ పెరిగే చెట్లివి. ఆలనా పాలనా లేకపోయినా, నీటివనరు లేకపోయినా తట్టుకుని పెరిగే చెట్లివి. ఇవి వందల సంవత్సరాలు మనగలుగుతాయి. మనం వంటల్లో ఉపయోగించే చింతపండు ఈ చింతకాయల నుంచే వస్తుంది. దీన్ని ‘భారతదేశపు ఖర్జూరం’ అంటారు. ఇది ఫాబేసి కుటుంబంలో సిసాల్పినాయిడే ఉపకుటుంబానికి చెందినది. దీని శాస్త్రీయనామం టేమరిండస్ ఇండికా. కొద్దిగా వగరు, ఇంకొద్దిగా తీపి ఉండే రింగు రింగులు తిరిగిన సీమచింతను జంగిల్ జిలేబి అంటారు. ఎన్నో ఔషధ గుణాలు కలిగిన సీమచింతలో క్యాల్షియం, ఫాస్పరస్, ఐరన్, నియాసిన్, విటమిన్ ‘సి’లు పుష్కలంగా ఉంటాయి. సీమ చింత చెట్టుకి నిండా ముళ్లుంటాయి. వీటి ఆకుల్ని మేకలు, గొర్రెలు బాగా తింటాయి. అయితే ఇటీవల కాలంలో ఈ మొక్కల సంతతి తరిగిపోవడంతో అంతరించిపోతున్న జాబితాలోకి జీవవైవిధ్య మండలి చేర్చింది. ఒక్కో చెట్టు 50 అడుగుల ఎత్తు వరకూ పెరుగుతుంది.



# పైనాపిల్ తింటే ఎన్నో ప్రయోజనాలు



తింటున్నప్పుడు కొంచెం తీయగా, ఇంకొంచెం పుల్లగా ఉండే పైనాపిల్ అంటే చాలా మంది ఇష్టంగా తింటుంటారు. అయితే వీటి వల్ల చాలా ప్రయోజనాలున్నాయని నిపుణులు చెబుతున్నారు. శరీరానికి అవసరమైన విటమిన్లు, పోషకాలు పైనాపిల్‌లో పుష్కలంగా ఉన్నాయని పేర్కొంటున్నారు. మనకు ‘విటమిన్ సి’ ఎంతో అవసరం. అయితే ఓ రోజుకు సరిపడా విటమిన్ సి ఒక కప్పు పైనాపిల్ నుంచి లభిస్తుంది. ఫలితంగా శరీరంలో రోగ నిరోధక శక్తి గణనీయంగా పెరుగుతుంది. కణాల మరమ్మతుల్లోనూ, కణజాలాన్ని పునర్నించడంలో ఉపయోగపడే ‘విటమిన్ సి’ పైనాపిల్‌లో మనకు కావాల్సిన మోతాదులో లభిస్తుంది.

ఇక ఇందులో యాంటీ యాక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. అవి కణాలను ఆరోగ్యంగా ఉంచుతూ వృద్ధాప్యం దగ్గరకు రానీయకుండా కాపాడుతుంది. గుండె జబ్బులు, కేన్సర్ వంటివి రాకుండా అడ్డుకుంటుంది. ఇక వ్యాయామం చేసే వారు పైనాపిల్ తిన్నా, జ్యూస్‌ను తాగినా మరిన్ని అదనపు ప్రయోజనాలుంటాయి. వేగంగా బరువు తగ్గడంలో ఇది దోహదపడుతుంది. జీర్ణ వ్యవస్థ సమస్యలు రాకుండా పైనాపిల్ కాపాడుతుంది. కడుపునొప్పి, అజీర్తి వంటి వాటిని దరి చేరనీయదు. ఇందులో ఉండే బ్రొమెలనిన్ అనే ఎంజైమ్ ఆహారం త్వరగా జీర్ణం అయ్యేందుకు కృషి చేస్తుంది. మల బద్ధకాన్ని ఇది దూరం చేస్తుంది. ఇలా ఎన్నో ప్రయోజనాలున్న పైనాపిల్‌ను రోజూ తీసుకుంటే చక్కటి ఆరోగ్యం సాధ్యపడుతుందని ఆహార నిపుణులు చెబుతున్నారు.

### విటమిన్ సి మరియు బి6 పుష్కలంగా ఉండే

# ఎర్రటి అరటిపండ్లు



ఎర్ర అరటిపండ్లలో విటమిన్ సి మరియు బి6 పుష్కలంగా ఉన్నాయి. ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థకు ఈ పోషకాలు అవసరం. ఒక చిన్న ఎర్రటి అరటిపండులో 9 నుండి 28 శాతం విటమిన్ సి మరియు బి6 ఉంటాయి. విటమిన్ సి మీ రోగనిరోధక వ్యవస్థ కణాలను బలోపేతం చేయడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుతుంది.ఎర్రటి అరటిపండు మూత్రపిండాలకు మేలు చేస్తుంది. ఇందులోని పొటాషియం కిడ్నీలో రాళ్లను నివారించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఈ పండులో విటమిన్ సి మరియు బి6 ఉన్నాయి, ఇవి మన రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. చర్మానికి మంచిది. అలాగే రక్తాన్ని శుభ్రపరుస్తుంది. బరువు తగ్గడంలో సహాయపడుతుంది. శక్తి స్థాయిని పెంచుతుంది మరియు రక్తహీనతను నివారిస్తుంది. కంటి సమస్యలు రాకుండా కాపాడుతుంది.

# ఎక్కువగా పుచ్చకాయ తింటే ఏమవుతుందో తెలుసా?



ఎండాకాలం వస్తే పుచ్చకాయలు వస్తాయి. చాలా మంది దాహం తీర్చుకోవడానికి పుచ్చకాయ తింటారు. అయితే పుచ్చకాయను ఎక్కువ మోతాదులో తీసుకోవడం వల్ల శరీరంలో నీటి స్థాయి పెరుగుతుంది. అలా జోడించిన అదనపు నీరు విసర్జించబడకపోతే, అది రక్త పరిమాణంలో పెరుగుదలకు దారితీస్తుంది. ఫలితంగా కాళ్లలో వాపు, అలసట, కిడ్నీ ఫెయిల్యూర్.. ఇలా శరీరంలో సోడియం స్థాయిలు కూడా తగ్గుతాయి.

100 గ్రాముల పుచ్చకాయలో దాదాపు 30 కేలరీలు ఉంటాయి. ఇందులో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల 500 గ్రాముల వరకు అంటే అరకేజీ వరకు తీసుకోవచ్చు. అంటే దీని ద్వారా శరీరంలోకి 150 కేలరీలు అందుతాయి. అలాగే, ఇందులో 100 గ్రాములకు ఆరు గ్రాముల చక్కెర ఉంటుంది. కాబట్టి పుచ్చకాయలో అర కిలోకు 30 గ్రాముల చక్కెర ఉంటుంది. పుచ్చకాయ తినడం చెడు కాదు కానీ అతిగా తినడం అనారోగ్యకరం. అందుకే ఏ పండ్లనైనా సరైన మోతాదులో మాత్రమే తినాలని వైద్య నిపుణులు అంటున్నారు.

# వేసవిలో చల్లచల్లని పుదీనా లస్సీ...



వేసవిలో చల్ల చల్లని పానీయాలను తాగాలని ప్రతి ఒక్కరికి అనిపిస్తుంటుంది. సాధారణంగా పెరుగుతో రకరకాల లస్సీలను తయారు చేసుకొని తాగుతూ ఉంటాం. అలాంటప్పుడు పుదీనాతో ఇంట్లోనే తయారు చేసుకునే ఒక లస్సీ రెసిపీని తెలుసుకుందామా.

కావలసిన పదార్థాలు: పుదీనా ఆకులు -కొన్ని, పెరుగు - 1 కప్పు, ఉప్పు- రుచికి సరిపడా , ఐస్ క్యూబ్స్.

తయారీ విధానంబీ ముందుగా పుదీనా ఆకులను శుభ్రంగా కడిగి పక్కకు పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక జార్ పెరుగు, పుదీనా ఆకులు, రుచికి సరిపడా ఉప్పు, కొన్ని ఐస్ క్యూబ్స్ ను వేసి మెత్తగా మిక్సీ పట్టుకోవాలి. ఇలా మిక్సీ పట్టుకున్న దానిని గ్లాసులో పోసుకోవాలి. దీంతో ఎంతో రుచిగా ఉండే పుదీనా లస్సీ తయారవుతుంది.పుదీనా ఆకులను మరీ ఎక్కువగా వేసుకుంటే అంత రుచిగా ఉండదు. కొంచెం ఫ్లేవర్ కోసం ఐదారాకులు వేసుకుంటే సరిపోతుంది. పుదీనా లస్సీలో తీపిని ఇష్టపడే వారు పంచదార లేదా తేనెను వేసుకోవచ్చు. దీనిని తాగడం వల్ల శరీరానికి చలువ చేయడమే కాకుండా శరీరానికి తక్షణ శక్తి అందిస్తుంది.

# రాత్రి వేళ నడకతో ప్రయోజనాలివే



చాలా మంది రాత్రి పూట భోజనం చేసిన తర్వాత నడుస్తూ ఉంటారు. తిన్నది జీర్ణం కావడానికే వారు అలా చేస్తుం టారని కొందరు తేలిగ్గా తీసుకుంటుంటారు. అయితే రాత్రి పూట భోజనం చేసిన తర్వాత కొద్ది సేపు నడిస్తే శరీరానికి ఎన్నో ప్రయోజనాలు న్నాయని నిపుణులు చెబుతున్నారు. రాత్రి పూట భోజనం చేశాక, 20 నుంచి 30 నిమిషాలు నడవాలి. ఇలా చేయడం వల్ల శరీరంలో మెటబాలిజం పెరుగుతుంది. వ్యాధులను కట్టడి చేసేలా రోగ నిరోధక శక్తి శరీరానికి చేకూరుతుంది. మధుమేహ బాధితులు రాత్రి పూట వాకింగ్ చేస్తే షుగర్ స్థాయిలను అదుపులో ఉంటాయి. ఇలా చేయడం వల్ల రక్త ప్రసరణ అందరిలో మెరుగ్గా ఉంటుంది. ఫలితంగా మానసిక ఒత్తిడి దూరమై, శరీరం చురుగ్గా ఉంటుంది.

# అధిక రక్తపోటు ఉన్నవారు వీటిని తీసుకోకూడదు...!



అధిక రక్తపోటు గతంలో వృద్ధులలో కనుగొనబడింది. అయితే ఇప్పుడు యూత్ లో కూడా దర్శనమిస్తోంది. అధిక బీపీ సమస్యకు కారణం రెగ్యులర్ డైట్ లేకపోవడం, జీవనశైలిలో తేడాలు. అయితే, చాలా మంది ఈ సమస్యను సీరియస్‌గా తీసుకోరు. అయినప్పటికీ, అధిక రక్తపోటుకు చికిత్స చేయకుండా వదిలేస్తే ప్రాణాంతకం కావచ్చు. అధిక బీపీ ఉన్నవారు ఈ క్రింది పదార్థాలకు దూరంగా ఉండాలి.

ఉప్పులో సోడియం ఎక్కువగా ఉండటం వల్ల అధిక రక్తపోటు రోగులకు ఉప్పు శత్రువుగా చెబుతారు. అధిక రక్తపోటు ఉన్న రోగులలో ఉప్పు తీసుకోవడం తగ్గించాలి. కొందరికి ఆహారం మీద ఉప్పు చల్లడం అలవాటు. అటువంటి పదార్థాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోకూడదు. ఆహారంలో సముద్రపు ఉప్పుకు బదులుగా రాతి ఉప్పును ఉపయోగించడం మంచిది. ప్రాసెస్ చేసిన మాంసాన్ని వాడకూడదు. ఎందుకంటే ఇందులో సోడియం కంటెంట్ కూడా ఎక్కువగా ఉంటుంది. దానిని కాపాడేందుకు ఉప్పు కలుపుతారు. కాబట్టి, ప్రాసెస్ చేసిన మాంసాన్ని తినకూడదు. ఇది కాకుండా సాస్, ఊరగాయ, చీజ్ లేదా బ్రెడ్‌తో మాంసాన్ని తినడం వల్ల సమస్య వేగంగా పెరుగుతుంది. కాబట్టి బీపీ ఎక్కువగా ఉన్నవారు ప్రాసెస్ చేసిన మాంసానికి దూరంగా ఉండాలి. కాఫీలోని కెఫిన్ రక్తపోటును పెంచడానికి పనిచేస్తుంది. అందువల్ల, అధిక రక్తపోటు ఉన్న రోగులకు కాఫీ తాగమని నిపుణులు సలహా ఇవ్వరు. మీకు అధిక రక్తపోటు సమస్య ఉంటే, కాఫీని మానేయడం మంచిది.

## కిడ్నీస్టోన్స్ ను తొలగించండి ఇలా ?



ఇటీవలి కాలంలో కిడ్నీలో రాళ్లు ఎక్కువవుతున్నాయి. ఎక్కువ పని గంటలు, శరీరానికి సరిపడా నీరు అందకపోవడం వల్ల ఈ సమస్య వస్తుంది. కిడ్నీ స్టోన్ యొక్క లక్షణాలు ఏమిటో తెలుసు కుందాం.విపరీతమైన వెన్నునొప్పి, కడుపునొప్పి, మూత్ర విసర్జనలో హెచ్చుతగ్గులు, మూత్రనాళంలో మంట, గులాబీ, ఎరుపు లేదా తెలుపు మూత్రం, మూత్రంలో దుర్వాసన, తరచుగా మూత్రవిసర్జన వంటి లక్షణాలు ఉంటాయి.అదనంగా, ఇన్ఫెక్షన్ తర్వాత వికారం, వాంతులు, చలి మరియు జ్వరం మూత్రపిండాల్లో రాళ్ల ఉనికిని సూచిస్తాయి. కిడ్నీలో రాళ్లను మందులతో తొలగించవచ్చు. అయితే ఈ లక్షణాలు స్వల్పంగా ఉంటే ఇంట్లోనే చికిత్స చేయవచ్చు. ఎలాగో తెలుసుకుందాం.ఆయుర్వేదం- కిడ్నీలో రాళ్లను వదిలించుకోవడానికి ఒక వ్యక్తి క్రమం తప్పకుండా నిమ్మరసం తాగాలని పరిశోధనలు చెబుతున్నాయి. నిమ్మకాయలో సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. ఇది కాల్షియం నుండి రాళ్ళు ఏర్పడకుండా శరీరం నిరోధిస్తుంది. సిట్రిక్ యాసిడ్ రాయిని విచ్ఛిన్నం చేస్తుంది మరియు దానిని బయటకు పంపుతుంది.నిమ్మరసం వల్ల శరీరానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. లెమన్ వాటర్ రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల శరీరంలోని బ్యాక్టీరియా నశిస్తుంది. నిమ్మరసంలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది.

ఆయుర్వేద శాస్త్రాలలో తులసికి చాలా ప్రాముఖ్యత ఉంది. తులసి ఆకులలో ఎసిటిక్ యాసిడ్ ఉంటుంది, ఇది మూత్రపిండాల్లో రాళ్లను కరిగించి నొప్పిని తగ్గిస్తుంది. తులసి ఆకులలో శరీరజీర్ణవ్యవస్థను మెరుగుపరచడానికి ఉపయోగించే అనేక పోషకాలు ఉన్నాయి.తులసి ఆకులు శరీరంలో ఎలాంటి వాపునైనా తగ్గిస్తాయి. తులసి ఆకు రసంలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి, ఇవి శరీరంలో మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి. అయితే, అన్ని మూత్రపిండాల్లో రాళ్లు ప్రారంభ దశలో పని చేయవు. వ్యాధి ముదిరిన తర్వాత తప్పకుండా వైద్యుడిని సంప్రదించండి.



## పాలు ఏ సమయంలో తాగాలి?

పాలు శరీరానికి కావాల్సిన బలాన్ని ఇస్తుంది. అయితే కొంత మంది ఉదయాన్నే పాలు తాగుతుంటారు. మరి కొందరు సాయంత్రం తాగుతుంటే.. పాలు తాగకుండా నిద్రకు ఉపక్రమించని వారు మరికొందరు ఉంటారు. పాలు తాగే సమయంపై చాలా మందిలో కన్ఫ్యూజన్ ఉంది. అయితే ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ చేసేటప్పుడు పాలు తాగితే న్యూట్రియెంట్స్ అంది ఇమ్యూనిటీ పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఇక రాత్రి పడుకునే ముందు పాలు తాగితే పాలలో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ విడుదలై మంచి నిద్ర పడుతుందట. అలాగే నెర్వస్ సిస్టమ్ రిలాక్స్ అవుతుంది. అయితే ఆయుర్వేదం ప్రకారం పాలు సాయంత్రం పూట తాగాలని అంటుంటారు. ఇక పాలలో గుడ్ ఫ్యాట్స్, ప్రోటీన్, విటమిన్-డి, మెగ్నీషియం, క్యాల్షియం, పొటాషియం వంటివి ఉంటాయి. పాలు తాగితే ఎముకలు బలంగా ఉంటాయి. బీపీ నార్మల్ గా ఉంటుంది.

# సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్

## - విశాఖ తూర్పులో ఘనంగా పట్టాలు పంపిణీ
## - రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్



విశాఖపట్నం(విజయభాను న్యూస్): అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలోనే 90శాతానికి పైగా హామీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్ అన్నారు. విశాఖ నగరం లోని తూర్పు నియోజకవర్గం పరిధిలోని వివిధ వార్డులకు చెందిన లబ్ధి దారులకు ఇళ్ల పట్టాలను ఆయన అందచేశారు. స్థానిక ఎ.ఎస్. రాజా గ్రౌండ్స్ లో గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన అమర్ నాథ్ మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడే ఆరోగ్యశ్రీ వంటి అద్భుత పథకాలను అమలు చేశారని, జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత అమ్మ ఒడి, రైతు భరోసా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రజల మన్ననలు అందుకుంటు న్నారని మంత్రి అమర్ చెప్పారు. సంక్షేమం పేరు చెపితే రాజశేఖర్ రెడ్డి, జగన్ గుర్తుకు వస్తారని ఆయన

అన్నారు .దేశంలో నే మరెక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో 32 లక్షల మందికి సొంత ఇళ్లు మంజురు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఇటువంటి వంటి ఘనత దక్కలేదని ఆయన చెప్పారు. లబ్ధిదారులకు ఎక్కడో మారుముల ప్రాంతాల్లో ఇళ్ల స్థలను కేటాయించలేదని, జాతీయ రహదారులు, నగర పరిధిలోన్ను ప్రాంతాల్లోనే స్థలాలు కేటాయించి ఇళ్ల నిర్మాణానికి నిదులు కేటాయించారని మంత్రి అమర్ వెల్లడించారు.ఇటు వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు జగన్ ఒక పక్క చేపడుతుంటే, ప్రతి పక్ష నేత చంద్ర బాబు కోర్టులకు వెళ్లి పథకాలు అమలు కాకుండా అడ్డుకుంటున్నారని మంత్రి అమర్ ఆవేదన వ్యక్తం చేశారు. మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు రాష్ట్ర చెప్పుకోదగ్గ ఒక్క సంక్షేమ పథకాన్నిఅమలు చేయలేకపోయారని, ఒక్కపథకం పేరు చెప్పినా ఆయన కాళ్ళ కింద నుంచి దూరి వెళతానని అమర్ నాథ్ సవాలు విసిరారు.

జనంలో విశ్వాసం కోల్పోయిన చంద్రబాబు వచ్చే ఎన్నికల్లో 175 సీట్లు గెలుచుకుంటామని చెప్పడం ఆయన తెలివి తక్కువతనానికి నిదర్శనమని అమర్ అన్నారు. జగన్ చేస్తున్న అభివృద్ధిని అడ్డుకుంటే వచ్చే ఎన్నికల్లో మూడుసీట్లు కూడా రావని ఆయన అన్నారు. జగన్ రాష్ట్రలోని మహిళలకు బీసీ, ఎస్టీ, ఎస్సీలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారని చంద్రబాబు హాయంలో ఈ వర్గాలకు కనీస ప్రాధాన్యత లేకుండా పోయిందన్నారు. జగన్‌ను టీడీపీ నాయకులు అయ్యన్నపాత్రుడు, అనిత తదితరులు తీవ్రంగా పరుష పదజాలంతో విమర్శిస్తుంటే చంద్రబాబు చప్పట్లు కొట్టడాన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలని అమర్ ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ని రెండోసారి ముఖ్యమంత్రిని చేయడానికి తాను ఒక సామన్యకార్యకర్తగా ఎక్కడికైనా వచ్చి పనిచేస్తానని అమర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, తూర్పు నియోజకవర్గానికి చెందిన కార్పోరేటర్లు, కార్పోరేషన్ చైర్మన్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగానే మంత్రి అమర్ పలువురి లబ్ధిదారులకు తన చేతుల మీదుగా పట్టాలను పంపిణీ చేశారు.

# గీతం అంతర్జాతీయ చెస్ పోటీలు

## అగ్రస్థానంలో రష్యా ఆటగాడు బోరిస్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రపంచ చదరంగ సమాఖ్య (ఫైడ్) మరియు అఖిల భారత చదరంగ సమాఖ్య పర్యవేక్షణలో ఆంధ్ర చదరంగ సంఘం వారం రోజుల పాటు నిర్వహిస్తున్న గీతం యూనివర్సిటీ 3వ వైజాగ్ గ్రాండ్ మాస్టర్స్ ఇంటర్నేషనల్ చెస్ టోర్నమెంట్-2022 పోటీలు తుది దశకు చేరు కున్నాయి. గురువారం జరిగిన పోటీలలో "ఎ" కేటగిరి విభా గంలో 9వ రౌండ్ పూర్తిఅయ్యేసరికి రష్యాకు చెందిన 2524 రేటింగ్ క్రీడాకారుడు గ్రాండ్ మాస్టర్ స్వచన్‌కో బోరిస్ 7.5/9 పాయింట్ల ఆధిపత్యంతో కొన సాగు తుండగా మరో 5గురు వివిధ దేశాలకు చెందిన గ్రాండ్ మాస్టర్‌లు 7/9 పాయింట్ల ఆధిక్యంతో నిలిచారని వారిలో ఇద్దరు భారత క్రీడాకారులు ఉన్నారని ఆంధ్ర చెస్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.భీమారావు తెలిపారు. భారత క్రీడాకారులు పవర్ హర్షిత్ (భారత 1873 ర్యాంకింగ్ క్రీడాకారుడు) మరో భారత క్రీడాకారుడు ఆరాధ్య గార్గ్ (భారత 2275 ర్యాంకింగ్ క్రీడాకారుడు) గెలుపొందగా హర్షిత్ రంజన్ సాహు (భారత 1668 ర్యాంకింగ్ క్రీడాకారుడు) అమెరికాకు చెందిన గ్రాండ్ మాస్టర్ జిత్నోవ్ రాసెట్ (అమెరికా 2183 ర్యాంకింగ్ క్రీడాకారుడు) పైనా మరో భారత క్రీడాకారుడు రీతాబ్రాత చక్రబర్తి (భారత 1699 ర్యాంకింగ్ క్రీడాకారుడు) కజికిస్తాన్‌కు చెందిన అబ్ధి జాఫర్ అసైల్ పై విజయం సాధించారని కార్యదర్శి తెలిపారు. చదరంగం రేటింగ్‌లో 1600 దిగువన ఉన్న క్రీడాకారులకు నిర్వ హిస్తున్న "సి"కేటగిరి విభాగం పోటీలలో గురువారం 8 మంది క్రీడాకారులు 5.5/6 పాయింట్ల ఆధిక్యంతో కొనసాగుతున్నారని వీరిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కె.శ్రీనివాస గోపాలరెడ్డి, మజ్జి రాంచరణ్ తేజ ఉన్నారని కార్యదర్శి వెల్లడించారు. స్విస్ లీగ్ పద్ధతిలో 10 రౌండ్‌లలో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు పోటీల డైరక్టర్ కె.వి.వి.శర్మ తెలిపారు.




## మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు

# మిస్ అండ్ మిసెస్ పోటీలు

## - న్యూ హోప్ ఫౌండేషన్ నిరంతర సేవలు అభినందనీయం
## - కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి



**విశాఖపట్నం (విజయభాను న్యూస్) :** న్యూ హోప్ ఫౌండేషన్ ద్వారా డాక్టర్ మంచ నాగమల్లేశ్వరి నిరంతరం సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని జిల్లా గ్రంథాల య మాజీ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట నగేష్ కొనియాడారు. ఫౌండేషన్‌ఆధ్వర్యంలో మిస్ అండ్ మిసెస్ ఉత్తరాంధ్ర - 2022 పోటీల్లో భాగంగా గురువారం స్థానిక హోటల్లో సెమీ ఫైనల్స్ జరిగాయి. సెమీ ఫైనల్స్ కు ఎంపికైన మహి ళలు ప్రదర్శించిన సాంస్కృతిక





కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ క్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన కళా ఆసుపత్రి యం డి డాక్టర్ రమణ మూర్తి మాట్లాడుతూ న్యూ హోప్ ఫౌండేషన్ ఇటువంటి మంచి కార్యక్రమం నిర్వహిం చడం వల్ల మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందిం చేందుకు ఎంతో దోహదపడు తుందన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నాగమల్లేశ్వరి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా మిస్ అండ్ మిసెస్ ఉత్తరాంధ్ర - 2022 పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.

ఈ పోటీలకు సంబంధించిన ఫైనల్స్ ఈ నెల 27న ఉడా చిల్డ్రన్స్ థియేటర్ ఎరీనా లో జరుగుతాయన్నారు. చేనేత కార్మికులకు తమ వంతు సహాయం అందించేందుకు ఫండ్ రేజింగ్ నిమిత్తం ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

## సియంఆర్‌మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల

# నూతన భవనం ప్రారంభోత్సవం

గొల్లలపాలెం, ఎండాడ, (విజయభాను న్యూస్): గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గొల్లలపాలెం, ఎండాడ గ్రామం నందు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవనమును సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్ యాజమాన్యం పూర్తి నిధులతో సుమారు 58 లక్షల రూపాయల విలువతో నిర్మాణం చేపట్టటం జరిగింది. ఈ స్కూలులో సుమారు 400 మంది విద్యార్థులు చదువుకునేందుకు సరిపడా 8 క్లాసు రూము బ్లాకులను నిర్మించారు, ఈ కార్యక్రమంలో భారతదేశంలో అతి పెద్ద ఎన్.జి.ఓ. సంస్థ అయిన రౌండ్ టేబుల్ ఇండియా ఫ్రీడం త్రూ ఎడ్యుకేషన్ బ్లాక్, వాల్టేర్ రౌండ్ టేబుల్ 92 వారు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాము లయ్యారు.

ఈ నూతన భవనం ప్రారంబోత్సవానికి ముఖ్య అథితులు : సి.ఎం.ఆర్. అధినేత మావూరి వెంకటరమణ మరియు శాసనసభ్యులు - మాజీ మంత్రివర్యులు - ముత్తంశెట్టి శ్రీనివాసరావుచేతుల మీదిగా 16 జూన్, 2022న గురువారం మ.2:00 గం.కు ఘనంగా ప్రారంభోత్సవం చేయటం జరిగినది. గౌరవ అతిథులుగా : మండల విద్యాధికారి, - శ్రీమతి కె.సువర్ణ మరియు వార్డ్-6, యండాడ, విశాఖపట్నం కార్పొరేటర్ - లొడగల అప్పారావు తదితరులు పాల్గొనటం జరిగినది.



ఈ కార్యక్రమంలో సి.ఎం.ఆర్. అధినేత మావూరి వెంకటరమణ గారు మాట్లాడుతూ, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు ఉచిత విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో ఎండాడ గ్రామమందు గల ఈ స్కూలుకు అవసరమైన భవనాలను నిర్మాణం చేపట్టటం జరిగినది కావున ఎండాడ గ్రామ పిల్లలను ఈ స్కూలులో బాగా చదువుకుని ఈ స్కూలుకు మంచి పేరు తీసుకువస్తారని ఆశిస్తున్నామన్నారు. అదేవిధంగా శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుగారు మాట్లాడుతూ గ్రేటర్ విశాఖ నగర అభివృద్ధి కార్యక్రమాలలో సి.ఎం.ఆర్. అధినేత మావూరి వెంకటరమణ గారు ఎల్లపుడూ ముందుండటం విశేషం, ఎండాడ గ్రామంలో ఉన్న పిల్లలకు అందుబాటులో ఈ స్కూలును సుమారు 58 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎండాడ గ్రామ ప్లిలలు ఈ స్కూలులో బాగా చదువుకుని మరింత ఉన్నత చదువులు చదవాలని ఆశిస్తున్నామన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com